ఆరోగ్య ఫార్మశి,
నందికొట్కూరు, కర్నూలు (ఎ.పి.)
పాము కాటుకు సంజీవి యున్నది. విష మెక్కి మరణ దశ్థితిలోనున్న మనుష్యుడు 2 నిముషములకే లేచి కూర్చుండును. సీసా రు. 3/-లు. (2) స్త్రీల సమస్త తెల్లవెరుగులు 1 వారమునకు 90 శాతం బాగు చేసెడి మందు గలదు. సీసా రు. 3/- వెల కక్కువయినా గుణము చెప్పినట్లే యుండును. పోస్టేజి రు. 1/- అదనము.

302011

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 144

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు అవయవమునకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

బుధవారం 26-8-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

రాష్ట్రఆహారపరిస్థితిపైఆందోళనఅనవసరం: మంత్రి హామీ

ఇప్పటివరకు 2 లక్షల టన్నుల నిల్వల ప్రకటన

నదీజలాల్లో మన వాటా తగ్గే వీల్లేదని మంత్రి ఏ. సి. వాదన

మద్రాస్, ఆగస్టు 25 :

"ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో అయిదు కోస్తాజిల్లాల నుండి రెండులక్షల టన్నుల బియ్యం నిల్వవున్నట్లు వెల్లడించ బడిందనీ, వర్తకులందరు, కొంతమంది రైతులు సరుకు నిల్వలను ప్రకటించారనీ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి చెప్పారు.

చిత్తూరుజిల్లాకు వెడుతూ నేడు విమానములో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ, ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇక్కడికి వచ్చారు. వారి వెంట పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు కూడా వున్నారు.

విమానాశ్రయంలో శ్రీయుతులు కె. ప్రకాశం, యం. యల్. సి. బి. నాగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రులకు పూలమాలలువేసి స్వాగతము చెప్పారు. స్వాగతము ఇవ్వడానికి వచ్చినవారిలో ఆంధ్ర పవిత్ర వారపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ, శ్రీయుతులు జె. వి. సోమయాజులు, పి. సూర్యనారాయణ, ఉస్మాన్ అలీఖాన్, వెంకటగిరి రాజా, ఇంకా అనేకమంది ప్రజలు వున్నారు.

వ్యవసాయమంత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బియ్యానికి ఎల్లాంటి ఇబ్బంది లేదనీ ఈ వేళాఖరుకు వుత్పత్తిదార్లవద్ద వున్న నిల్వలు కూడా వెల్లడికాగలవనిచెప్పారు.

బియ్యంకోసము గొడవగా వున్నందున తక్కువ ఆదాయవర్గంవారికి హైదరాబాద్‌లో మాత్రం కార్డులపద్ధతి అమలుజరుపబడిందని ఆయన అన్నారు.

కేంద్రము, మద్రాస్‌కు బియ్యం ఇప్పుడు ధారాళముగా రవాణా అవుతున్నట్లు తెలియజేసి ఎంతసరుకు బయటకుపోతున్నదీ తెలిసే నిమిత్తము చౌకీలదగ్గర తనిఖీ జరుగుతోందని శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

ఆహారపరిస్థితితృప్తికరముగావుందనీ, ఆందోళనచెంద నవసరంలేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కృష్ణా నదీజలాల్లో ఆంధ్ర వాటా ఎంతమాత్రం తగ్గినదీ వీలులేదని ఏ. సి. ప్రకటన

"కేంద్ర ప్రభుత్వము కేటాయించిన 800 టి. యం, సీల నీటి వినియోగానికి సరిపడిన ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలు జరుపుతోందనీ, ఈ మొత్తము ఎంతమాత్రము తగ్గించే అవకాసము లేదని" ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ, సి. సుబ్బారెడ్డి నేడు మీనంబాకం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఢిల్లీలో కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టరు కె. యల్. రావు సమక్షంలో జరిగిన చర్చలు కేవలం ఒకరినొకరు అర్థము చేసుకొనుటకు జరిగాయని అంతకుమించి నిర్ణయాలేమీ జరుగలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

కృష్ణాజలాల్లో 400 గాక 530 టి. యం. సి. లు కేటాయించాలని కేంద్రమంత్రి త్వము ప్రతిపాదించినట్లు, మైసూరుకూడా ఎక్కువ కావాలని కోరుతున్నట్లు వచ్చిన వార్తలనుగూర్చి అడుగగా శ్రీ సుబ్బారెడ్డి ఇలా అన్నారు: "800 టి. యం. సీల నీటికానికి సరిపడిన ప్రాజెక్టులు అమలుజరిగినాయి. జరుగుతున్నాయి. నిజానికి 1951 సప్పందము ననుసరించి 900 టి.యం.సీ.ల నీరు రావలసివుంది. అందువలన ఈ మొత్తాని ఎంతమాత్రము తగ్గించేవీలులేదు. అంతేగాక కృష్ణలో ఎంతనీరువున్నదీ సరియైన లెక్కలు లేవు. మేమువేసిన లెక్కలప్రకారము 1800 టి.యం. సీలు వున్నాయి. మా లెఖకి కేంద్రం అంచనాకు కొంచెము తేడావుంది. కేటాయించిన నీటిని ఆంధ్ర వినియోగించుకోగా మహారాష్ట్రి ప్రభుత్వము ఇప్పుడు ఇరిగేషన్‌కు కావాలంటూ ఏవో ప్రాజెక్టులను చూపిస్తున్నారు.

మద్రాస్‌కు నీటిసరఫరాగూర్చి ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానముగా మీగులు నీటిని ఇప్పుడానికి కెల్లాంటి ఆక్షేపణలేదని ఆయన అన్నారు.

ఇండోనేషియా జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లండన్‌లోని ఇండోనేషియన్ దౌత్యప్రతినిధి శ్రీ సుయోటో—సూర్యోడిపురో, శ్రీమతి పురో ఆగస్టు 19 న విందుచేశారు. విందుకు వచ్చిన సోవియట్ రాయబారి శ్రీ అలెగ్జాండ్రా సోల్డాటోవ్‌కు (కుడివైపున) శ్రీమతి పురోలు స్వాగతం చెప్పినప్పటి చిత్రం. —యు. పి. ఐ.)

సహకారపరపతి పోటీకిబ్యాంకులు

గ్రామాల్లో ఏర్పాటు ఆలోచన

ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : వ్యవసాయంయొక్క అవసరాలను తీర్చేవిధంగా, పరిపాలనావిధానాన్ని పునర్వ్యవస్థీకరించవలసి ఉన్నదని కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సూచించారు.

శాంతిభద్రతల రక్షణకోసం రూపొందించబడిన వ్రస్తుత వ్యవస్థ, త్వరితత్వరగా మారిపోతున్న రైతు లవసరాలను తీర్చటానికి ఉద్దేశింపబడి ఉండలేదని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్' వద్ద మాట్లాడుతూ మంత్రి వివరించేశారు.

వ్యవసాయ క్షేత్రానికి రక్షణ కల్పించటం కంటె, ఏ ఆడిట్ ఉద్యోగుల అభ్యంతరాల నుంచో, లేక ఏ పబ్లిక్ అకౌంట్స్‌కమిటీవేసే చిక్కు ప్రశ్నలనుంచో స్వయంగా తనమతాను కాపాడుకోటానికి ఒక్క పాలకవ్యవస్థ తాపత్రయ పడుతున్నట్లు కనిపిస్తుంది.

ఈ సమస్యను పరిష్కరించటానికి శ్రీ సుబ్రహ్మణ్యం రెండు సూచనలు చేశారు. ఒకటి—వ్యవసాయ వ్యవహర్తకు ఉన్నతహోదా యిచ్చి వ్యవసాయానికి సంబంధించిన తుది సలహాకు ఆయనమీద ఆధారపడటం. రెండవది భారత పౌరకార్యోగులు, వ్యవసాయంలో నిర్దిష్టమైన సాంద్రశిక్షణ కార్యక్రమాలలో తర్ఫీదుకావటం.

"ప్రస్తుతం, నిస్తరణీయ వ్యవస్థను గ్రామీణ వ్యవసాయదారుడు, తాను ఉపయోగించుకొనవలసినంతగా ఉపయోగించటం లేదు. ఇది విచారకరమైన విషయం. ఎంత సేపూ గ్రామస్థాయి కార్యకర్తపైపే ఆతడు చూస్తుంటాడు. అతనిని అగౌరవపరచటానికి మళ్లీ వెమదీయడు, ఇవి చాలా చిత్రంగా కనిపిస్తుంది. గ్రామస్థాయి కార్యకర్తలు సక్రమంగా ఎన్నిక చేయబడకపోవటం, లేదా తగినంతశిక్షణ పొందకపోవటం కొంతవరకు కారణం," అని కేంద్రమంత్రి తెలిపారు.

తరువాత సహకార పరపతి సంస్థల పని విధానాన్ని విమర్శిస్తూ, మన గ్రామాల్లోని చాలా సంఘాలు, ఎవరో కొద్దిమంది ధనికుల స్వంత హక్కు భుక్తంలో ఉన్నాయన్నారు.

వ్యవసాయానికి సరవతిని పంపిణీ చేయటానికిగాను, ఒక పోటీ సంస్థ ప్రవేశాన్ని, సహజీవనాన్ని అనుమతించటాన్ని గురించి తీవ్రంగా యోచిస్తున్నానని ఆయన చెప్పారు. ఉదాహరణకు యితర సంస్థల్లో కనిపించే తాత్సారపు చర్యలను పాటించకుండా పరపతి యివ్వటానికి వాణిజ్యపు బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాంచీలను—శాఖలు—నెలకొల్పవచ్చు. ఈ పోటీ మూలంగా సహకార పరపతిలో గూడా తగు మార్పులు రావచ్చు." అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వస్త్రుతల ధరల రంగంలో ఏర్పడిన ప్రతిస్పందనను గురించి, వ్యవసాయం అభివృద్ధి సమస్యలను గురించి గూడా ఆహారమంత్రి ప్రసంగించారు.

తృణ ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల రేటు కంటె జనాభా అభివృద్ధి రేటు హెచ్చుగా ఉండటమే ప్రస్తుత ప్రతిస్పందనకు కారణమని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

విజయవాడలో 150 మంది కమ్యూనిస్టుల అరెస్టు

విజయవాడ, ఆగస్టు 25: పికెటింగ్ జరిపే నిమిత్తమై నే డిక్కడ తాలూకాఆఫీసు ఆవరణలోకి ప్రవేశించ ప్రయత్నించిన 150 మంది కమ్యూనిస్టు వలంటీర్లను పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు.

ఇలా నిర్బంధములోకి తీసుకోబడిన వారిలో 12 మంది స్త్రీలుకూడా వున్నారు. 46 పైసలకు కిలో చొప్పున బియ్యం అమ్మాలనీ ఆహారధాన్యాల వ్యాపారమును ప్రభుత్వం చేపట్టాలనే నివాదాలుచేస్తూ కమ్యూనిస్టు వలంటీర్లు జట్లుజట్లుగా తాలూకాఆఫీసు ఆవరణలోకి ప్రవేశించేందుకుప్రయత్నించారు.

వెల్లంకి విశ్వేశ్వరరావు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తాలూకా కచేరీవద్ద సత్యాగ్రహంచేసిన శాసనసభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావుతోసహా 150 మంది కమ్యూనిస్టు వాలంటీర్లను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు వీరిలో ఇద్దరు 20 మంది స్త్రీలు వున్నారు తాలూకా కచేరీలో ప్రవేశించి ఆధిధరలకు విరసనగా ఉద్యోగులను పనిచేయవలదని వారు కోరదలచారు. కాని సత్యాగ్రహంను ఆవరణలోకి పోకుండానే గుమ్మంద గ్గరనే అపివేశారు. ఈ 150 మంది సత్యాగ్రహులు 10 జట్లుగా సత్యాగ్రహములో పాల్గొన్నారు. వీరికి శ్రీ వి. విశ్వేశ్వరరావు నాయకత్వము వహించారు, కొంతమందిని వదిలివేసినట్లు తెలుస్తోంది.

నిన్నటినుంచి తాలూకా ఆఫీసువద్ద శ్రీ కాట్రగడ రాజగోపాలరావు నాయుత్వాన నిరాహారదీక్ష జరుపుతున్న 32 మంది నేడు కూడా తమ దీక్షను కొనసాగించారు. వీరు తెల్లవార్లు అక్కడే కాలం గడిపారు.

నెల్లూరులో 9 మంది నిరశన వ్రతం

నెల్లూరు, ఆగస్టు 25 : ధరల తగ్గించాలనీ, బ్యాంకులను జాతీయం చేయాలనీ కోరుతూ కమ్యూనిస్టుపార్టీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా నేడిక్కడ కలెక్టరు కార్యాలయముముందు శ్రీయుతులు బి. ఎల్లమందారెడ్డి, ఎం. శంకరయ్య, పి, రామకోటయ్య, పి: దశరథరామయ్య, కె. చంద్రమోహన్, షేక్ ఖాశీమ్, మరో ముగ్గురు నిరాహారదీక్షను ప్రారంభించారు.

కమ్యూనిస్టుల సత్యాగ్రహం సందర్భంగా యీ నెల 31 వరకు ప్రదర్శనలను, బహిరంగ సభలను నిషేధిస్తూ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. సి. పి. శర్మ నేడు భారత పోలీసుచట్టంలోని 30 సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీచేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్లమందారెడ్డి, తదితర కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ నాయకులకు నోటీసులు జారీచేయబడినవి. (స్వ. వి.)

సత్యాగ్రహంరెండోరోజు 34 మంది అరెస్టు

హర్తాళ్ విఫలంచేయ కాంగ్రెసు తీవ్రకృషి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: నేడు, వరుసగా రెండవ రోజున నిషేధ ఉత్తర్వును ఉల్లంఘించిన కారణానికి పోలీసులు 34మంది కమ్యూనిస్టు ఆహార సత్యాగ్రహుల జట్టును అరెస్టు చేశారు. సత్యాగ్రహులు ఎటువంటి పత్రంపై సంతకాలు చేయటానికి నిరాకరించటంతో పోలీసులు వారిని ఒక నగర మేజస్ట్రేటు ముందు హాజరు చేస్తున్నారు.

అరెస్టుచేయబడిన వారిలో నగర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రాజ్ బహాదూర్ గౌర్, ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, ఫులపాలక సంఘ సభ్యుడు శ్రీ వై. వెంకటేశ్వరరావు ముగ్గురు స్త్రీలు శ్రీమతులు భూదేవి, పద్మ, ఖైజరు ఖనం ఉన్నారు. అరెస్టు సమయంలో ఈ స్త్రీలలో ఇద్దరు చంటిపిల్లలను ఎత్తుకుని ఉన్నారు.

డాక్టర్ రాజ్ బహాదూర్ గౌర్ నాయకత్వంలో సత్యాగ్రహులు ముల్తాన్ బజారులోని సెంట్రల్ బ్యాంకులో ప్రవేశించటానికి యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఉభయుల మధ్య స్వల్పమైన పెనుగులాట జరిగిన అనంతరం సత్యాగ్రహులను పోలీసులు వేన్లలో తీసుకువెళ్ళారు,

వీరు సత్యాగ్రహం జరుపుతున్న సమయంలో అక్కడ రాష్ట్రీ కమ్యూనిస్టుపార్టీ (మితవాదవర్గం) కార్యదర్శి శ్రీ నిరంరాజశేఖరరెడ్డి, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఉన్నారు.

సత్యాగ్రహం చివరిరోజు రేపు శ్రీ పిల్లలమర్రి సత్యాగ్రహం జరుపుతారు. రేపు హర్తాళ్ జరపవలసిందిగా హైదరాబాదు నగర కమ్యూనిస్టు సంఘం పౌరులకు విజ్ఞప్తి చేసింది. వామపక్ష కమ్యూనిస్టులు, జనసంఘ సంయుక్త సోషలిస్టు పార్టీ కొద్దిమంది స్వతంత్రులు రేపు 'హైదరాబాదు బంద్' చేయాలని ఆదేశించియున్నారు.

ప్రతిపక్షాలు వర్యకు వ్యతిరేకంగా నగర బంద్‌లో పాల్గొనవలదని పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆహార పరిస్థితిని బాగు చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించవలసిందిగా నగర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ కాంగ్రెసు కార్యకర్తలను సమీకరిస్తూ రేయింబవళ్ళు పని చేస్తున్నారు.

దేశీయాంగమంత్రి మారువేషం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : నేడు కమ్యూనిస్టులు ఢిల్లీలో సాగించిన ధరల నిరసన ఉద్యమంపట్ల ప్రజల వైఖరి ఏమిటో పరిశీలించేందుకుగాను దేశీయాంగమంత్రి శ్రీ నందా ఎవరికీ తెలియని పద్ధతి నయా బజారుకు వెళ్లి ఈ ఉద్యమ వ్యవహారాన్ని పరిశీలించారు.

ఇందుకుగాను ఆయన తమ వేషాన్ని కొంచెం మార్చారు. పెద్ద ఏగ్రేని తలమీద ధరించారు. పెద్దఅంగోర్‌కోటు వేసుకున్నారు, జనంలో ఆయన్ను ఎవరూ గుర్తుపట్టినట్లు లేదు, పైగా కళ్లకు చలువ అద్దాలుగూడా తగిలించుకున్నారు.

కమ్యూనిస్టుల ఉద్యమంపట్ల ప్రజలవైఖరి ఎట్లావున్నదో, అధికారులు ఇందులో ఎట్లా వ్యవహరిస్తున్నారో ఆయన ఈ వేషంలోవుండి 10 నిమిషాలపాటుపరిశీలించారు.

చేస్తున్నారు.

ఉప్పుడుబియ్యం పేరుతో గోవాకు అక్కుళ్లు ఎగుమతి

--బందరు మిల్లర్లకు కలెక్టరు హెచ్చరిక

బందరు, ఆగస్టు 25: బందరు నుండి గోవాలోని మార్గోవాకు యీనెల 15 న 7 వ్యాగనుల ఉప్పుడుబియ్యం, 17 వ తేదీన 8 వ్యాగనుల అక్కుళ్లు, 7 వ్యాగనుల ఉప్పుడుబియ్యం ఎగుమతి చేయబడినట్లు తెలుస్తున్నది.

మార్గోవాకు ఉప్పుడు బియ్యం పేరుతో అక్కుళ్లను మిల్లర్లు ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలాంటి తప్పు పనులు చేసినట్లయితే గట్టి చర్యలు తీసుకోవలసి వస్తుందని జిల్లా కలెక్టరు శ్రీ అంజద్‌అలీఖాన్ మిల్లర్లను గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

చౌకడిపోలకు పనికిరాని బియ్యం

ఇక్కడి చౌకడిపోలకు కేటాయిస్తూ అధికారులు పంపిన పరిమిట్లు ఎందుకూ పనికిరాని ప్రజలు వాడని గరికెల బియ్యాన్ని ఇవ్వడం జరిగిందని తెలుస్తున్నది.

ఈ విషయం వివరించినప్పటికీ, ఆ బియ్యాన్ని తీసుకురావాలని, లేనిచో డిపోల లైసెన్సులు రద్దు చేస్తామని డిపోదారులను అధికారులు హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

మైసూరుకు ఆంధ్ర బియ్యం రవాణా బంద్

బెంగుళూరు, ఆగస్టు 25: ఆంధ్ర ప్రదేశ్‌లోని మిల్లర్లు సహకరించని ఫలితంగా మైసూరుకు ఆంధ్ర బియ్యం సప్లైపూర్తిగా బంద్ అయిందని మైసూరు వాణిజ్య మండలివారు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

బియ్యం పర్మీకరణ, ఆయా రకాల బియ్యం ధరల విషయంలో స్వల్పమైన సర్దుబాట్లను మైసూరు ప్రభుత్వం చేయవచ్చని తెలుస్తున్నది.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, ఆహారశాఖామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, ఆహార శాఖాధికారులు నిన్న వ్యాపారస్థులతో చర్చలు జరిపారు. వివిధ రకాల బియ్యానికి ప్రభుత్వము నిర్ణయించిన ధరలు వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లేవనీ, ప్రభుత్వము నిర్ణయించిన ధరకు, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తి కేంద్రాలలోని బియ్యం ధరకు రు. 4—5 లు తేడా ఉన్నదనీ, ఆంధ్రనుండి బియ్యం కొనితేవడం చాలా కష్టంగా ఉందనీ వ్యాపారస్థులు తెలియజేసుకున్నారు.

ఆ తరువాత శ్రీ కృష్ణప్ప పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మద్రాసు, కేరళ రాష్ట్రాలుమైసూరుబియ్యంరకాలుధరలు నిర్ణయించనందున, ఆ రెండు రాష్ట్రాలకు మైసూరునుండి బియ్యం రవాణా జరుగుతున్నదన్నారు.

మామూలుగా బెంగుళూరు నగరానికి ఆంధ్రనుండి 7 వేల బస్తాల బియ్యం వచ్చేవనీ, ధర నిర్ణయించనప్పటినుండి ఆంధ్రనుండి మైసూరుకు బియ్యం రవాణా చాలా తగ్గిందనీ, పరిస్థితి కూడా కొంత క్లిష్టమైనదనీ మంత్రి శ్రీ కృష్ణప్ప చెప్పారు. ప్రతినెల 7500 టన్నుల గోధుమలు మైసూరు రాష్ట్రానికి వచ్చేననీ, స్వస్తుతము గోధుమల రవాణా 50 శాతం తగ్గిపోయిందనీ ప్రభుత్వ దృష్టికి తెలిపినట్లు కూడా ఆయన అన్నారు.



పనామా
ప్రత్యేకతతో చేయువారు.
ఇవి చివరి పీల్చువరకూ మంచివి
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి . 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
Greens' Advtg.

* వర్గ ప్రకటనలు *

కావలెను

నెలకు 120 రూ॥ నుండి 220 రూ॥ జీతములుపై టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, P.U.C. H.S.C; S.S.L.C; and Matric Passedor failed(boys&girls)శిక్షణ పొందుటకుకావలెను. 1రు.M.O పంపినప్రాస్పెక్టస్‌అప్లికేషన్‌ఫారంపంపబడును. Principal B.T. & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt.

కావలెను

జూనియర్‌లో లేడీలెక్చరరు కావలెను. అభ్యర్థి ఎం. ఎస్‌సి. లేక బి. ఎస్‌సి. ఆనర్సు ఫస్టు లేక సెకండ్‌క్లాసురో ప్యాసయియుండవలెను. రిటిస్టారు, ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు వారికి ఒకకాపీని పంపుచూ, కరెస్పాండెంటుకు దరఖాస్తు చేయండి. (ప్రిన్సిపాల్, జె.ఎం.జె. కాలేజి ఫర్ విమెన్, తెనాలి.

కావలెను

పెండ్‌పండ్, విదేశ ప్రింటంగయంత్రములు, 30" పైగావుండే సేవర్‌కటింగ్ మిషన్, హైడెల్‌బెర్గ్ ఆలో డెమ్మీ లేక క్రౌన్ ఫోలియోస్, అట్టపెట్టెలను మడతపెట్టుట & కోయుటకు తగినటువంటి విక్టోరియా లేక టి. టి. ఐ, లేక యే యితర తయారీ అయినయంత్రము. ఆఫ్ సెట్ మిషన్లు కావలెను. సంప్రదించండి: ది మద్రాస్ కార్డన్స్, కార్డ్‌బోర్డ్ బాక్స్‌మేకర్స్, 522, టి.హెచ్. రోడ్, మద్రాసు—21.

నిరాటంకముగాను ఆకర్షణీయముగాను వ్రాయుటకు

బ్రిల్ ఫౌంటెన్ పెన్ సిరాలు

ఇండస్ట్రియల్ రిసెర్చ్ కార్పొరేషన్ మద్రాసు — 41.

కావలెను

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటి లిమి॥ పాలకొల్లు (పంచదార ఫ్యాక్టరీ) ప.గో.జిల్లా.

వారిచే ఈ దిగువ వివరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

కావలసిన పోస్టులు

I మెకానికల్ సెక్షన్:

1. స్పిన్ యింజినీరు 1
   విద్యార్హత: మెకానికల్ ఇంజినీరింగులో డిగ్రీ లేక డిప్లొమా.
2. బాయిలర్ అటెండెంట్స్ 3
   విద్యార్హత: 1 వ తరగతి బాయిలర్ అటెండెంటుసర్టిఫికెట్.
3. ఇంజను డ్రయివర్సు 2
4. బాయిలింగ్ హౌసు ఇన్‌ఛార్జి 2
   ('ఏ' గ్రేడు ఫిట్టరు)
5. టర్‌బైను ఆపరేటరు 1
6. మిల్లు ఇన్‌ఛార్జి 1
7. జనరల్ ఫిట్టరు 1
8. 'బి' గ్రేడు ఫిట్టరు 5
9. బాయిలరు వాటర్‌మెన్ 4
10. ఫైర్‌మెన్ 2
11. టర్నర్ 1
12. అసిస్టెంటు మౌల్డర్ 1
13. కలాసీలు 2
14. టిన్‌స్మిత్ 1

II ఎలెక్ట్రికల్ సెక్షన్:

1. అసిస్టెంటు యింజినీరు (ఎలెక్ట్రికల్) విద్యార్హత: ఎలెక్ట్రికల్ ఇంజినీరింగులో డిగ్రీ లేక డిప్లొమా 1
2. ఎలక్ట్రీషియన్లు 2
3. సూపర్‌వైజర్లు 2

III మాన్యుఫాక్చరింగు సెక్షన్:

1. మాన్యుఫాక్చరింగు కెమిస్టు 1
2. లేబరేటరీ కెమిస్టు 1
   విద్యార్హత: బి. ఎస్‌సి., (కెమిస్ట్రీ)
3. జూస్ సూపర్‌వైజరు 1
4. సల్ఫర్ స్టౌవ్ వర్కరు 1
5. వాక్యూం ఫిల్టర్ ఆపరేటర్లు 2
6. ఎవాపరేటరు మేటు 1
7. షేప్‌మేన్ 1
8. అసిస్టెంటు షేప్‌మేన్ 4
9. సెంట్రిఫ్యూగల్ ఆపరేటర్సు 6

అనుభవము: యిరుటములు I, II & III లకు సుగర్ ఫ్యాక్టరీలలో కనీసము 5 సంవత్సరముల అనుభవము ఉన్నవారే దరఖాస్తులు పంపుకోవలెను.

IV అగ్రికల్చర్ సెక్షన్:

1. అగ్రికల్చరల్ అసిస్టెంట్సు 2
   విద్యార్హత: బి. ఎస్‌సి. (అగ్రి)

దరఖాస్తులను సర్టిఫికెట్లు, యోగ్యతా పత్రముల యొక్క నకళ్ళను జతపరచి ఈ క్రింది విరుమంతో 15-9-1964 తేదీలోగా పంపవలెను.

(1) పేరు మరియు చిరునామా
(2) ఉద్యోగం పేరు (3) వయస్సు
(4) విద్యార్హతలు (5) అనుభవము
(6) ప్రస్తుత జీతము
(7) కావలసిన కనీస జీతము

ఇంటర్వ్యూకు పిలువబడు దరఖాస్తుదారులకు రాకపోకలకు పాకెట్లుకు దగ్గరదారిని I (1), II (1) మరియు (III) (1) పోస్టులకు రెండవ తరగతి రైలు ఛార్జీలు, మిగిలిన పోస్టులకు మూడవ తరగతి రైలు ఛార్జీలు యివ్వబడును.

ఉద్యోగములో ఉన్న దరఖాస్తుదార్లు వారి వారి డిపార్టుమెంట్లు ద్వారా దరఖాస్తులు పంపుకోవలెను.

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి,
MLA ప్రెసిడెంటు.

పబ్లిక్ నోటీసు

నెల్లూరుజిల్లా, పొదిలితాలూకా, కలుజువ్వల పాడు కావుపుత్రులు వెంకన్న వెంకయ్య భార్య వెంకటసుబ్బమ్మ తమభర్తతాలూకు యావదాస్తులను 13-6-62 సెటిల్మెంటు పత్రంద్వారా నాకు చేయబడియున్నది. సదరు ఆస్తులపై ఆమెకు యెలాటిహక్కులు లేవు. ఒట్లు పరాధీనంచేసినను అవి చెల్లవని యిందు మూలకముగా తెలియచేయడమైనది.

ఓరుగంటి కృష్ణమూర్తివ్రాలు.

డిపార్టుమెంటు ఆఫ్ లైట్‌హౌసస్ అండ్ లైట్‌షిప్స్

డైరెక్టర్ జనరల్ ఆఫ్ లైట్ హౌసస్ & లైట్‌షిప్స్, మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్, సెంట్రల్ సెక్రటేరియట్, నార్త్ బ్లాక్, న్యూఢిల్లీ, వారిచే ఆంధ్రవదేశ్, కృష్ణా జిల్లాలోని పాల్స్ దీవి పాయింట్ (మచిలీపట్టణం యొక్క లోవర్ పాయింట్) వద్ద ఒక లైట్ హౌస్‌టవర్, స్టాఫ్ క్వార్టర్లు మొదలగువాని నిర్మాణమునకు సీలు చేయబడిన టెండర్లు 24-9-64 తేది వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 4,68,634/- టెండరుసారం ఖరీదు రు. 7-50 ఇతరవివరములకు 22-8-64 తేది ఇండియన్ ట్రేడ్ జర్నలు చూడండి. DA-7(102)/64

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు
టిబ్ టెండరు నోటీసు

పనిపేరు: కృష్ణాజిల్లా, నందిగామ తాలూకాలోని తిమ్మాపూర్, అల్లూరు గ్రామముల వద్ద కొండవాగుకు అడ్డముగా చెర్వు నిర్మించుట.

పైనుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు కె2 ఫారములో 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల వద్దనుండి విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో రి29-9-64తేదీ పా॥గం॥4-00 లవరకూ తీసుకొనబడును.

ధరావతు సొమ్ము: రు. 8,200/- అప్లికేషనుకు ఆఖరు తేదీ: 19-9-64.

టెండరు ఫారములఖరీదు రు.10-20పై అప్లికేషన్లు విజయవాడ సూపరింటెండింగు ఇంజనీరువారి వద్దనలు అసిస్టెంటుగారి చిరునామాకు పంపవలెను.

(సం) పి. వెంకటపతిరాజు,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ సర్కిలు.

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో గ్రేడ్ అప్రెంటిస్‌షిప్ కొరకై అవివాహితులైన భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ మరియు అవసరమగు అర్హతలను గూర్చిన వివరములు ఈ క్రింద తెలుపబడినవి.

వయస్సు: 1965 జనవరి 1 వ తేదీ నాటికి 14 మరియు 18 సంవత్సరముల మధ్య యుండవలెను. గరిష్ట వయఃపరిమితి (i) షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు 3 సంవత్సరములును, (ii) వృత్తిని కోల్పోయిన వ్యక్తులకు ఒక సంవత్సరమును సడలింపబడును.

అర్హతలు: కనీసము మెట్రిక్యులేషన్, లేక దానికి సమానమగు స్టాండర్డువరకు చదివియుండవలెను. మెట్రిక్యులేషన్ పరీక్షను, సబ్జక్టులలో సైన్సు ఒకటిగా కలిగి ప్యాసయి వున్నయెడల ప్రాధాన్యత చూపబడును.

శిక్షణాశాలలు: మూడు సంవత్సరములు, లేక అప్రెంటిసెస్ అక్టు వనుసరించి కొన్ని ట్రేడ్‌లకు నిర్ణయించబడిన కాలము.

స్టయిఫెండు: రు. 55-1-58. మరియు సాధారణ ఎలవెన్సులు. క్రాఫ్ట్స్‌మన్ షిప్ సర్టిఫికెట్‌ను కలిగివున్న అభ్యర్థులకు 6 నెలలవరకు, నెలకు 1 కి రు. 56/- తరువాత నెలకు రు. 57/-లు మరియు సాధారణ ఎలవెన్సులు.

శిక్షణ యివ్వబడు ట్రేడులు: ఫిట్టర్, టర్నర్, మిల్లర్, గ్రైండర్, షేపర్, స్లాటర్ మరియు/లేక స్లైనర్, బ్లాక్‌స్మిత్, షీట్ మెటల్‌వర్కర్, వెల్డర్ (గ్యాస్ మరియు ఎలెక్ట్రిక్), పైప్‌లంబర్, మిల్‌రైట్/మెకానిక్ (మెయింటెనెన్స్).

ఈ ఉద్యోగములో 12½% షెడ్యూల్డు కులముల అభ్యర్థులకును, 5% షెడ్యూల్డు తెగల అభ్యర్థులకును కేటాయింపబడును.

అభ్యర్థుల ఎన్నిక ఈ క్రింది వాటిపై ఆధారపడి జరుగును.

(ఎ) 1964 అక్టోబరు 21 వ తేదీన జరుగు వ్రాత పరీక్ష.

(బి) నీలగిరి వద్దనున్న ఆరువంకాడులోని కార్డైట్ ఫ్యాక్టరీ/మద్రాసు, ఆవడిలోని క్లాతింగ్ ఫ్యాక్టరీవద్ద జరుగు ఇంటర్వ్యూ, సైకో-టెక్నికల్ టెస్టు, మరియు మెడికల్ పరీక్షలు.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమును "జనరల్ మేనేజర్, కార్డైట్ ఫ్యాక్టరీ, అరువంకాడు, నీలగిరీస్/క్లాతింగ్ ఫ్యాక్టరీ, ఆవడి, మద్రాసు, లేక డి.జి.ఓ.ఎస్. (సర్వెంట్ డివిజన్) 18, రాడన్ స్ట్రీట్, కలకత్తా—16" వారినుండి అభ్యర్థనను పంపి పొందవచ్చును.

ప్రాస్పెక్టస్‌లో తెలుపబడిన విధముగా వివరములు జతచేయబడిన నిర్ణీత ఫారములోని దరఖాస్తును అందుకొనుటకు ఆఖరుతేది: 28-9-1964. ఒక పోస్టుపెట్టు సైజు (2"×2½") మచారుగా) ఫోటోగ్రాఫును మరియు రు. 2/-విలువకలిగిన (షెడ్యూల్డు కులములు, మరియు తెగలవారికి 0-50పై॥) క్రాస్డ్ పోస్టలు ఆర్డరు పంపబడును. శిక్షణ 1965 జనవరి 1వ తేదీనుండి ప్రారంభింపబడును.



రాజమండ్రిలో ఆగస్టు 15 తేదీని శ్రీ గౌతమీ వ్యాయామ విద్యాశాల నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల విజేతలు: నిలబడినవారు (ఎడమనుండి కుడికి) ఎస్. సూర్యారావు కె. రామకృష్ణారెడ్డి వి. గోపాలకృష్ణ 1964-65 సం॥కు 'గౌతమశ్రీ'గా ఎన్నికైన పి. రామం వి. నరసింహారావు ఏ. ముక్తేశ్వరరావు (వేట్లపాలెం) మోకాళ్ళపై వున్నారు. వై. అప్పలరాజు, ఎం. రామారావు

"గౌతమిశ్రీ"గా పి. రామం ఎన్నిక

రాజమండ్రిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

రాజమండ్రి, ఆగస్టు 19: 18 వ స్వాతంత్ర్య దినోత్సవమున ద్వితీయ తూర్పు గోదావరిజిల్లా వెయిట్‌లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ గౌతమిశ్రీ 64, 65) పోటీలు. శ్రీ గౌతమి వాగాదిమ కళాశాల ఆవరణలో కళాశాల అధ్యర్యమున ది. 15—8—64 న జరుపబడినది. పి. రామం గౌతమిశ్రీగా ఎన్నికైనారు. ఆ నాటి ఉదయం శ్రీ బత్తిన సుబ్బారావుచే పతాక ఆవిష్కరణ జరిగినది. వెయిట్ లిఫ్టింగ్ పోటీలు శ్రీ సుబ్బారావుగారిచే ప్రారంభింపబడినది. పోటీలకు ముందు కళాశాల సెక్రటరీ శ్రీ కనులు అయిన శ్రీ అట్టూరి నారాయణరావు పోటీదార్లకు ప్రేక్షకులకు స్వాగతము చెప్పినారు. వెయిట్ లిఫ్టింగ్‌లో జరిగిన పోటీలలో తరగతులవారీగా ఈ క్రింది వారు నెగ్గినారు. (అంకెలు వరుసగా ప్రెస్, స్నేక్స్, క్లీన్ అండ్‌జర్క్ మరియు మొత్తం పోనులలో తెలుపబడినది)

ఫ్లైవెయిట్ తరగతి: (1) ఎస్. పుల్లారావు (సామర్లకోట) 160, 155, 190, 504. (2) ఎర్రా వీర్రాజు (రాజమండ్రి) 140, 130, 180, 450. (3) పేరాబత్తి వెంకటేశ్వర్లు (రాజమండ్రి) 130, 100, 150, 380.

బాంటం వెయిట్ తరగతి: (1) కె. రావు కృష్ణారెడ్డి (ద్రాక్షారం) 140, 155, 195, 490. (2) జె.ఎస్.ఎల్. నరసింహారావు (రాజమండ్రి) 145, 150, 190, 485. (3) ఎమ్. సుబ్బారావు (కాకినాడ) 130, 100, 150, 380.

ఫెదర్‌వెయిట్ తరగతి: (1) వి. గోపాలకృష్ణ (సామర్లకోట) 140, 150, 200, 490. (2) చింతాబత్తుల కృష్ణ (రాజమండ్రి) 155, 135, 180, 470. (3) వై. సుబ్బారావు (పెదపూడి) 155, 125, 180, 460.

లైట్ వెయిట్ తరగతి: (1) వి. నరసింహారావు (ద్రాక్షారం) 200, 170, 245, 615. (2) ఎస్. అప్పారావు (సామర్లకోట) 175, 145, 210, 530. (3) నాగేంద్రగుప్త (రాజమండ్రి) 135, 130, 170, 435.

మిడిల్‌వెయిట్ తరగతి: (1) ముక్తేశ్వరరావు (ద్రాక్షారం) 170, 170, 230, 570. (2) ఆబ్బులు (పెదపూడి) 145, 130, 190, 465.

(3) రామకృష్ణ (కాకినాడ) 120, 120, 170, 410.

మిడిల్ హెవీ తరగతి: (1) రామారావు (వేట్లపాలెం) 190, 160, 230, 580.

శరీర సౌష్ఠవ పోటీలు: మొదటి రెండుషార్టు తరగతి: (1) అప్పలరాజు (కాకినాడ) (2) భాస్కరరావు (కాకినాడ)

మిడిల్ తరగతి: రామారావు (కాకినాడ) సుబ్బారావు (కాకినాడ)

టాల్ తరగతి: (1) పి. రామం బి.ఎస్.సి (కాకినాడ) ప్రథమ గ్రేడోకి లాగా రెండు రౌండులలో పి. రామం ప్రథమంగా వచ్చి ("గౌతమిశ్రీ. 64—65" గా నిర్ణయింపబడినారు. తదుపరి కళాశాల ప్రెసిడెంటుగారైన శ్రీ తాడల లక్ష్మీనారాయణరెడ్డి సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానసభలో స్వాగత వచనం పలుకగా (శ్రీ కూర్‌రాల్ స్పెషలీ (గేడ్ ము నిమిల్ కమిషనరు) అధ్యక్షత వహించిరి.

ప్రత్యేక అభ్యర్థులుగా శ్రీ సంజల్‌రావుపేట వారిగారు ప్రధానోపన్యాసకులుగా శ్రీ కలువచెంబంగారాజ వెయిట్ లిఫ్టింగ్, దేశీయ వ్యాయామ పద్ధతుల పై ఉపన్యసించారు. కళాశాల వైస్ ప్రెసిడెంటుగారైన శ్రీ ప్రసాదరావు కళాశాల పూర్వ చరిత్రను వివరించారు. శ్రీమతి విమలాదేవి కూర్‌రాల్ పోటీలో నెగ్గిన వారికి బహుమతులు పంపిణీచేసారు. శ్రీ నాగేంద్రగుప్త వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది. (స్వ.వి.)

కరన్సీ దొంగవ్యాపారం సందర్భంగా అరెస్టులు

కలకత్తా, ఆగస్టు 25: పాకిస్తానీ కరెన్సీని దొంగచాటుగా భారత్‌కు చేరవేసు న్న ఆరోపణపై ఒక కలకత్తా వ్యాపారస్థునితో సహా 5 గురు వ్యక్తులను దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

వీరి ఇళ్లమీద దాడిచేసిన సందర్భంలో పోలీసులకు ఆ ఇళ్లలో 67 వేల రూపాయల దాకా పాకిస్తానీ కరెన్సీ పట్టుబడింది.

స్వాతంత్ర్యోత్సవాలు

కర్నూలు

జిల్లా కాంగ్రెసు కార్యాలయం పై జాతీయ జెండాను శ్రీ ప్యాపరియల్లను ఎగురవేశారు పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలు శ్రీయుతులు నజీముద్దీన్, ఎం. హనుమన్నప్ప పి.ఎస్. కృష్ణమూర్తి, వై.వి. సుబ్బరాయ నాయుడు తదితరులు ఆహారధాన్యాల ధరలను గురించి ప్రసంగించారు. శ్రీమతి పి. రామానుజమ్మ వాయులు కూడా మాట్లాడారు. జిల్లా పరిషత్ సమావేశమందిరములో జరిగిన సభలో శ్రీ పుట్టూరి సుబ్బారెడ్డి, శ్రీ పాలాది రామయ్యగార్లు మాట్లాడారు. జిల్లా పౌరసంబంధాల శాఖవారు నెహ్రూ చిత్ర పటాలను, పంచవర్ష ప్రణాళికప్రగతిని విశదం చేసే చిత్రాలను ప్రదర్శించారు. కొత్తపేట బేసిక్ పాఠశాలలో శ్రీ జె. లక్ష్మణసింగ్ టాకూర్, పురపాలకసంఘ కార్యాలయము పై శ్రీ పాలాది రామయ్య జెండాను ఎగురవేశారు. ఇక్కడున్న మూడు కళాశాలల్లో మరి వివిధ కార్యాలయముల పైనా జాతీయ జెండాను ఎగురవేయడమైనది.

చిత్తూరు

పోలీసుకార్యాలయాన్నరణలలో కలెక్టరు శ్రీ టి. లక్ష్మీరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసులు, ఎన్.సి.సి. విద్యార్థులసమర్పించిన వందనాన్ని స్వీకరించిన తరువాత హర్షాతిరేకతతో ప్రజలు సమైక్యతతో స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనవలెనని కలెక్టరు విజ్ఞప్తి చేశారు. శ్రీ ఎన్.పి. చంగల్‌రాయనాయుడు శ్రీ సి.డి. నాయుడు గార్లు కూడా ప్రసంగించారు. ప్రభుత్వ ఆస్పత్రులలో బీదలకు అన్నదానము జరిగినది. జిల్లా కాంగ్రెసు కార్యాలయములో తాంబూలాలు పంచారు. పట్టణ, మండల కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యమున జరిగినది. హిందీ మహా విద్యాలయములో శ్రీ డి. అంజనేయులు నాయుడు, జిల్లా పరిషత్ కార్యాలయములో శ్రీ లక్ష్మీరెడ్డి, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ గారు పతాకాన్ని ఎగురవేశారు. బంగార పైనుస్కూలు, కల్లూర్ పైనుస్కూలు, బహుళార్థ పాటశాలల్లో పతాకోత్సవములు జరిగినవి. (స్వ. వి.)

నెల్లూరు

పోలీసు పెరేడు మైదానములో జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసమూర్తి జాతీయ పతాకమును ఎగురవేశారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ కృష్ణమూర్తి అహుతులకు స్వాగతము చెప్పారు. సాయంత్రము కలెక్టరు తమ బంగళాలో ఇచ్చిన తేనీటి విందులో మంత్రి శ్రీ ఏ.పి. సుబ్బారెడ్డి పాలొన్నారు.

వి. ఆర్. కాలేజి మైదానములో మంత్రి శ్రీ ఏ.పి. సుబ్బారెడ్డి సమక్షమున వెయ్యి మంది ఎన్.సి.సి. విద్యార్థులు దేశరక్షణకు పాటుపడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఎన్.సి.సి. అధికారు స్వాగతం ప్రారంభమైనది. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజీ వి.ఆర్. కాలేజీల విద్యార్థులు వివిధ పాటశాలల విద్యార్థులు పాల్గొన్నారు. హెడ్ పోస్టాఫీసు, టెలిఫోను, టెలిగ్రాఫ్ ఆఫీసులమీద కలెక్టరు కార్యాలయము మీద పి.డబ్ల్యు.డి ఆఫీసు మీద ఆయా కార్యాలయాల అధికారులు పతాకోత్సవము జరిపారు.

బుచ్చి రెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయం పై, ఆధ్యక్షుడు శ్రీ దొడ్డ అన్నారెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. వెనుబల్లి పంచాయతీ కార్యాలయం పై జాతీయ పతాకాన్ని ఆ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ పుచ్చలపల్లి వెంకటకృష్ణారెడ్డి ఎగురవేశారు. (స్వ.వి.)

గుడివాడ

గుడివాడలో స్వాతంత్ర్య దినోత్సవములు వైభవంగా జరిపారు. అన్ని లఘికార ఆనధికార భవనములు త్రివర్ణ పతాకములతో అలంకరింపబడినవి. స్థానిక పురపాలక భవనంమీద, బాలికోన్నత పాటశాల, హైస్కూల్ సెకండరీ పాటశాలలో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కె. రాజబాబయ్య పతాక ఆవిష్కరణ చేస్తూ, బాల బాలికలకు క్రమశిక్షణతో మెలగిడుతకు భారత పౌరులుగా ఆదర్శకులు కావలెనని ఉద్బోధించారు. వ. "కాం" అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావు, పట్టణంలోని ముఖ్య కూడలి స్థలాలలోనూ ఆర్.టి.సి. వర్కర్సు యూనియన్ ఆఫీసు గుడివాడబ్యూటీరియల్, మునిసిపల్ హైస్కూళ్లలోను పతాక ఆవిష్కరణ చేస్తూ ఆహార సమస్య ఆందోళనవల్ల పరిష్కారం కాదని, అన్ని పార్టీలు సమైక్యతతో కృషి చేయాలనీ అన్నారు. పై పాటశాలలో శ్రీ వెన్నాపాలెం విద్యార్థి సమూహమును శ్రీ కె. రాజబాబయ్య అభివర్ణించారు. శ్రీ కె. రాజబాబయ్య గారు శైలచిత్రమును కమిషనర్ శ్రీ ఎస్. రంగారావు ఆవిష్కరించారు. వ్యాయామాదుల సంఘం భవనం సబ్‌కోర్టు, లయన్సు క్లబ్, అగ్నిమాపక దళం వారి భవనముల మీద స్థానిక సబ్‌జడ్జి శ్రీ కె.హెచ్. భూషణరావు పతాకోత్సవం చేస్తూ స్వాతంత్ర్య సిద్ధికై పాటుబడిన వీరుల యత్నాలను స్మరిస్తూ వారి ఆశయములు సిద్ధికి ప్రతి భారతీయుడు కృషి చేసినవాడే అయిన ఆత్మకు శాంతిని చేకూర్చినవారవుతారన్నారు. డివ్యూటీ కలెక్టరు ఆఫీస్. గుడివాడ క్లబ్ భవనము మీద ఆర్.డి.ఓ. శ్రీ డి. సుబ్బారాయులు, గాంధిచే కులో వి.వి. బ్రహ్మారావు 15 వ వార్డులో యస్. తాతానోహారరావు, గౌతమబుద్ధ పోస్టల్లో ఎ. విశ్వేశ్వరరావు గార్ల పతాకోత్సవం చేశారు. శ్రీ కె. కృష్ణారెడ్డి ఉపన్యసించారు. (స్వ.వి.)

జనార్దనపురం

జనార్దనపురం గ్రామంలో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో స్థానిక నుహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి గాదిరెడ్డి వెంకటనర్సమ్మ పతాకావిష్కరణ ఉత్సవం జరిపారు. సభకు శ్రీమతి ఈదుపుగంటి బావమ్మ అధ్యక్షత వహించారు. కృష్ణా జిల్లా భారతీయ గ్రామీణ మహిళామండలి అధ్యక్షుడు శ్రీమతి ముసునూరి కస్తూరిదేవి స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించారు. శ్రీమతి శ్రీ. కనులమ్మ వందన సమర్పణతో సభ ముగిసింది.

హనుమాన్ జంక్షన్

ఇక్కడ అప్పనపేడు పంచాయతీ వారు స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. శ్రీ ఎల మంచి పూర్ణచంద్రరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రధాన వీధులగుండా బాలబాలికలు రేగింపు జరిపారు. అప్పనపేడు పాటశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. ప్రభాకరరావు ఈ రేగింపుకు పౌరధ్వజం వహించారు. పిల్లలకు మిఠాయి పంచారు. బావులపాడు పంచాయతీ వారుకూడా స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు.

మంగళగిరి

పంచాయతీ సమితి కార్యాలయమువద్ద అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి వెంకట్రావు రెడ్డి పతాకావిష్కరణోత్సవం జరిపారు. స్కూలు విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సమితి ఉద్యోగులు పతాక వందన మాచరించారు. హరిజన బాలురకు పలకలు, దుస్తులు పంచారు. సమితి కార్య నిర్వాకోద్యోగి మాట్లాడారు. పిల్లలకు ఫలహారములు పంచారు. భావూజీ హరిజన హాస్టల్‌వద్ద శ్రీ కాళంగి వెంకటోత్తం, పంచాయతీ బోర్డువద్ద అధ్యక్షులు శ్రీ వి. వీరాస్వామి పతాకాన్ని ఎగురవేశారు. మండల కాంగ్రెసు వారు పతాకములతో అలంకరించిన ప్రభుత్వ బ్యాండు మేళములతో పూరేగింపుతూ అన్ని చౌకులలో పతాక ప్రతిష్ఠావోత్సవాలు జరిపారు.

గూడూరు

పోలీసు పెరేడు మైదానంలో గూడూరు సబ్ కలెక్టరు శ్రీ ఏ. వల్లియప్పన్ పతాక ఎందనోత్సవం చేశారు. శాసన సభ్యులు శ్రీ పి. సిద్ధయ్యనాయుడు సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు శ్రీ సిద్ధయ్యనాయుడు శ్రీ వల్లియప్పన్, శ్రీ గుడ్డెటి వీరనుబ్రహ్మణ్యం ముచ్చటించినారు. బాల బాలికలకు మిఠాయిలు పంచారు.

గూడూరు పురపాలక సంఘములో రాజ్యసభ సభ్యులు శ్రీ యస్. వి. కృష్ణారెడి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవముజ రుపబడినది. పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రావురెడ్డి పతాక వందనోత్సవం జరిపించినారు. అధ్యక్షులు శ్రీ యస్. వి. కృష్ణారెడ్డి కౌన్సిలర్లు శ్రీలంకా రమణయ్య, శ్రీ వి. వెంగయగార్లు, శ్రీమతి టి. సుందరం ఎడ్విను, శ్రీ వి. శ్రీనివాసరావు ప్రభృతులు స్వాతంత్ర్య దినమునుగూర్చి ముచ్చటించినారు. కమిషనరు శ్రీ వి. యస్. దేవర పోటీ నేర్పాటు చేశారు. బహుమతినిర్ణేతలుగా శ్రీ పి. ఎస్. మదనమోహన్, శ్రీమతి పి. లక్ష్మి మదన మోహన్‌గార్లు వ్యవహరించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. (స్వ. వి.)

జెంపెడ్‌పూర్ శివార్లకు వరదవల్ల ప్రమాదం

కంపెడ్‌పూర్, ఆగస్టు 23: సుబర్ణరేఖ ఖర్‌కాయ్ నదులు పొంగి కాటజంలేత ఉక్కు పట్టణమైన జంపెడ్‌పూర్ శివార సుకొట్టుకుపోయే ప్రమాదం సంప్రాప్తమైంది. జరిగిన మూడురోజులుగా ధారాపాతంగా వర్షాలుపడిన కారణంగా, ఈ నదులు పొంగాయి. ఇంకా పొంగుతున్నాయి.

ఆ సిద్ధాంతంలో నివసిస్తున్న జనాన్ని అప్పుడే సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

2 గ్రామాలపై నాగవిద్రోహుల దాడి

జోర్హాట్, ఆగస్టు 25: నాగవిద్రోహులగుంపు ఒకటి ఆదివారంరాత్రి అస్సాము-నాగభూమి సరిహద్దునగల రెండుగ్రామాలపైబడిదోచుకొని, మనుషులను కొట్టి, ఇళ్లకు నిప్పుపెట్టి పారిపోయినట్లు ఇప్పుడికి వర్తమానం వచ్చింది.

ఈ దుండగులు సైనిక దుస్తులు ధరించారనీ, వారివద్ద ఆయుధాలున్నవని తెలిసింది. వాళ్ళంట, మొదటరాత్రి 8 గంటల సమారుకు పెరాలిగాన్ గ్రామం మీదికి వచ్చారు. అక్కడ ముందు అస్సాం ప్రభుత్వ వ్యవసాయ విత్తనాల క్షేత్రం మేనేజర్ వుంటున్న ఇంటి పైబడి తేలికి అందిం దల్లా ధ్వంసంచేసి, వెయ్యిరూపాయలు విలువచేసే వస్తువులు దోచుకొన్నారట.

ప్రభుత్వానికి చెందిన ధాన్యపు నిల్వలను నిప్పుపెట్టి వెళ్ళి పశుపోషణ శాఖోద్యోగి ఇంటిపైన బడ్డారు. అక్కడ చౌకీదారును కొట్టారు. ఏడువందల రూపాయల సొత్తు దోచుకొన్నారు.

పిమ్మట పశువుల ఆస్పత్రి మీదికి పోయి ధ్వంసంచేశారు. మళ్ళీ వెళ్ళి ఉద్యోగి ఇంటికి నిప్పు పెట్టారు. ఆ ఇళ్ళలోనివారూ, చుట్టుప్రక్కలవారూ చెల్లా చెదురుగా పారిపోయారు.

తర్వాత ఆ గుంపు గోర్జార్ గ్రామానికి పోయి 11 పాకలకు నిప్పంటించారు. వాటిలో 5 పూర్తిగా దగ్ధమైపోయాయి, మనుషులకు అపాయంకలిగిన వైనమేమీ తెలయలేదు.

అధికారులు ఆ ప్రాంతాలకు అదనపు రక్షక బలగాలను పంపారు. జోర్హాట్ డిప్యూటీ కమిషనర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంటూ ఆ గ్రామాలలో ఎంతసష్టం కలిగింది చూసేందుకు వెళ్ళారు.

జిల్లాకలెక్టర్ల సమావేశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: ఈ సారి ఆంధ్రప్రదేశ్ జిల్లాకలెక్టర్ల సమావేశం నవంబరు 16, 17 తేదీలలో హైదరాబాదులో జరుగుతుంది.

నవంబరు 18 వ తేదీన రెవిన్యూబోర్డు కలెక్టర్లతో సమావేశమవుతుంది.

క్రీడారంగం

హంగరీ హాకీజట్టుపై భారత్ విజయం: హర్బీందర్ ప్రతిభ

వాంగరీ (న్యూ జిలెండ్), ఆగస్టు 24: భారత ఒలింపిక్ హాకీజట్టు నేడిక్కడ వాంగరీ టీమును 5-1 గోలులతో ఓడించింది. భారత సెంటర్ ఫార్వర్డ్ హర్బీందర్ సింగ్ పరుగుగా మూడు గోలులు సాధించారు.

న్యూజిలెండ్ ఛాలెంజ్ షీల్డును వాంగరీ జట్టు లోగడ సాధించివుండడం గమనార్హం.

భారత పురోగామి, జీడిలో పాటిల్, జోగిందర్, మిగిలిన

పాండిచ్చేరి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘనవిజయం

30 స్థానాలలో 22 కాంగ్రెస్ వశం:

పాండిచ్చేరి, ఆగస్టు 24: పాండిచ్చేరి రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అఖండవిజయాన్ని సాధించింది. ఈ శాసనసభ 30 స్థానాలలోను 22 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకొన్నది. ఇందులో యేనాంలో పోటీలేకుండా గెలుచుకున్న స్థానంగూడా కలిసి వుంది.

ఓట్ల లెక్కింపు వేటితో పూర్తి అయింది. మిగిలిన 8 స్థానాలు పీపుల్స్ ఫ్రంటువారు, ఇండిపెండెంట్లు సమంగా గెలుచుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ గూబర్ట్, మరో ముగ్గురు మంత్రులు, శాసనసభ సభాపతి గెలిచినవారిలో ప్రముఖులు. పీపుల్స్ ఫ్రంటు అభ్యర్థులలో శ్రీ సుబ్బయ్య గెలిచి, ఆయన భార్య శ్రీమతి సరస్వతి సుబ్బయ్య ఓడిపోయారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెస్ మొత్తం 29 స్థానాలకు పోటీచేసింది.

పాండిచ్చేరి కాంగ్రెస్‌లో విభేదాలే లేకపోతే, 28 స్థానాలలో కాంగ్రెస్ గెలిచివుండేదని రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. కందసామిపిళ్లై అన్నారు.

[నిన్న కొన్ని ఫలితాలు ప్రకటించబడినాయి. మిగిలినవి వివరంగా ఈ క్రింద పొందుపరచబడుతున్నాయి.]

యేనాంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కామిపెట్ట పోటీలేకుండా ఎన్నిక అయినారు.

నెడుంగాడు

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. షణ్ముగం ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	6548
పోలైనవి	5727
పి. షణ్ముగం (కాం)	3697
మారిపాల్ ఆంథోనీ అపోల్ (ఇం)	1939
చెల్లనివి	91.

మన్నాడిపేట

ఈ నియోజకవర్గంలో శ్రీ మాణిక్కవాసగ రెడ్డియార్ (కాంగ్రెస్) గెలుపొందారు.

మొత్తం ఓట్లు	7820
పోలైనవి	6675
మాణిక్కవాసగ రెడ్డియార్ (కాం)	3369
వేణుగోపాల్ (పి.ఎఫ్)	1347
ఎం. సుబ్బరాయన్ (ఇం)	1049
ఎం. పళని (ఇం)	534
ఎస్. నటరాజన్ (ఇం)	256
చెల్లనివి	120

గ్రాండ్ లీ

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. ఎం. సి. వరదపిళ్లై వెగ్గారు.

మొత్తం ఓట్లు	5897
పోలైనవి	5198
వరదపిళ్లై (కాం)	3544
నండరివాధన్ (ఇం)	1477
చెల్లనివి	107

ఎంబళం

ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీమతి పి. అంగమ్మాళ్ గెలిచారు.

మొత్తం ఓట్లు	8119
పోలైనవి	6414
అంగమ్మాళ్ (కాం)	4924
ఎస్. అండవన్ (పి. ఎఫ్)	1244
చెల్లనివి	246

తిరోణాలార్

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుబ్రాయులు ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	6886
పోలైనవి	5897
సుబ్రాయులు (కాం)	4000
సత్యమూర్తి (ఇం)	1772
అరుణాచలం (ఇం)	32
చెల్లనివి	93

పుదుసరం

ఈ నియోజకవర్గంలో పీపుల్స్ ఫ్రంటు అభ్యర్థి శ్రీ గురుసామి ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	8049
పోలైనవి	5890
గురుసామి (పి. ఎఫ్.)	2698
రాజమాణిక్కం (కాం)	2426
మునిసామి (ఇం)	633
చెల్లనివి	133

కాలపేట

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జీవరతిన ఒడయార్ ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	8943
పోలైనవి	7098
జీవరతిన ఒడయార్ (కాం)	4078
నారాయణస్వామి (పి. ఎఫ్.)	1555
రాధాకృష్ణనాయక్ (ఇం)	1329
చెల్లనివి	136

జౌపాలెం

ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంటు శ్రీజి. పెరుమాళ్‌రాజా గెలిచారు.

మొత్తం ఓట్లు	8063
పోలైనవి	5707
పెరుమాళ్‌రాజా (ఇం)	3098
దొరైముదిసామి (కాం)	2487
చెల్లనివి	122

ఖుస్సీ

ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ పి. ఎం. ఆష్రఫ్ ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	5885
పోలైనవి	3832
ఆష్రఫ్ (ఇం)	2367
పాల్ ఆంథోనీ (కాం)	789
మహమ్మద్‌హుస్సేన్ (పి. ఎఫ్.)	618
చెల్లనివి	58

తిరుబువన్

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ ఆర్. కులందై ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	7952
పోలైనవి	6127
కులందై (కాం)	3698
ఎస్. తంగవేలు (ఇం)	2273
చెల్లనివి	156

జాల్‌గారెట్

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ ఎస్. గోవిందస్వామి ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	7837
పోలైనవి	6227
గోవిందస్వామి (కాం)	2511
నారాయణస్వామి (పి. ఎఫ్.)	2481
దామోదరన్ (ఇం)	1144
చెల్లనివి	91

నెరవి

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ నాగముత్తుపిళ్లై ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు	6662
పోలైనవి	5752
నాగముత్తుపిళ్లై (కాం)	3222
రామస్వామి (ఇం)	2163
అంబికా మందిరమూర్తి (పి. ఎఫ్.)	277
చెల్లనివి	90

విల్లియనూర్

నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తిల్లాయ్ కంకరను విజయం సాధించారు.

మొత్తం ఓట్లు—8747, పోలైనవి—7111.

కనకరను (కాం)	4025
అబ్దుల్ రహిమాన్ (పి. ఎఫ్.)	2518
పకీర్ సాహెబ్ (ఇం)	433
చెల్లనివి	135

నెట్టపాకం

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెంకటసుబ్బారెడ్డి గెలిచారు.

మొత్తం ఓట్లు—7036, పోలైనవి—6200.

వెంకటసుబ్బారెడ్డి (కాం)	4964
రామపతిరన్ (ఇం)	978
చెల్లనివి	258

రాజ్‌నివాస్

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎడ్వర్ గూబర్ట్ గెలిచారు.

మొత్తం ఓట్లు—5328, పోలైనవి—3513.

గూబర్ట్ (కాం)	2722
పకీయం (ఇం)	662
రాబర్ట్స్ (పి. ఎఫ్.)	85
చెల్లనివి	44

రాజధానిలో ఫిలిం పరిశ్రమకు స్థలం

నిర్ణయానికి సలహాసంఘం: ప్రభుత్వ చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: రాజధాని నగరంలో స్టూడియో నిర్మాణానికి, చలనచిత్ర పరిశ్రమకు కేటాయించడానికి స్థలాన్ని ఎన్నుకొనడంలో ప్రభుత్వానికి సలహాఇచ్చే నిమిత్తం శ్రీయుతులు చక్రపాణి, బి. ఎన్. రెడ్డి, ఎల్. వి. ప్రసాద్, పి. పుల్లయ్యగారలతో ఏక సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయమై నాలుగైదు రోజులలో ప్రభుత్వ ఉత్తర్వు వెలువడుతుంది. ఈ సంఘం సాధారణ పరిపాలనాశాఖ ఉపకార్యదర్శి ప్రవారశాఖ డైరెక్టరుగా పనిచేసిన శ్రీ టి. రామచంద్రరావుకూడా ఉంటారు రామచంద్రరావు లూథర్‌నుంచి పదవి అప్పగించుకున్నారు.

రాజధాని నగరంలో రెండు స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం రు 5 లక్షలు చొప్పున అప్పిస్తుంది. ఇది ఎవరికి ఇవ్వాలనేది ఇంకా నిర్ణయంకాలేదనీ, ఆ విషయమై ఇంకా పరిశీలన జరుగుతున్నదనీ, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాజధానిలో చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటోంది. ఈ సంఘం మొదటి దశగా సంఘంగా ఉంటుంది. ఈ సంఘం నివేదిక ఇవ్వడానికి ఎట్టి కాల వ్యవధి నిర్ణయించబడినట్లులేదు.

నిజామాబాదు పరిషత్తు అధ్యక్షుని ఎన్నికతేదీ

ఆగస్టు 27 కు మార్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: ఇంతకు ముందు ఎ. పి. పి. సి. ప్రకటించిన చొప్పున ఆగస్టు 28 వ తేదీన కాకుండా, ఆగస్టు 27 వ తేదీన నిజామాబాదులో నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఎన్నిక నమోదేశంలో ఏ. పి. సి. సి. పరిశీలకునిగా వ్యవహరిస్తారు.

సునౌలి-పొఖారారోడ్డు: నేపాల్‌కు భారత్ సహాయం

ఉక్కుకోటా పెంచేందుకు కూడా నిర్ణయం

ఖట్మండూ, ఆగస్టు 24: తొమ్మిది కోట్ల రూపాయల వ్యయంపై సునౌలి పొఖారా రోడ్డు నిర్మించేందుకు రేపు (25 వ తేదీ మంగళవారం నాడు) ఒకంబడికపై సంతకం చెయ్యబోతున్నట్లు భారత ప్రభుత్వ విదేశాంగశాఖామంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

నేపాలీ ప్రతినిధివర్గంతో గంటపేపుసంప్రతింపులు జరిపినమీదట శ్రీ స్వరణ్‌సింగ్ విలేఖరులతో ముచ్చటిస్తూ నేపాల్‌లో ప్రాజెక్టుల నిర్మాణం మరింత చురుకుగా సాగేందుకు నూటికి మరి 40 వంతుల ఉక్కుకోటా వెంటనే సప్లయిచేస్తున్నట్లు వెల్లడించారు.

సునౌలీ పొఖారురోడ్డుకు సర్వేపని ఈవరకే ముగిసింది, అక్టోబర్‌లో నిర్మాణం ప్రారంభమౌతుంది.

పశ్చిమబెంగాల్ కొసవ (నేపాల్‌వద్ద) కలరాధి కావూర్ రైల్వేకేంద్రంలో రవాణా సదుపాయాలు వృద్ధిచెయ్యడం సమయమై పునరాలోచన జరిపేందుకుకూడా భారత్ అంగీకరించినట్లు శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. పాకిస్తాన్‌తో నేపాల్ వాణిజ్యానికది సంబంధించినది. అయితే నేపాల్ ప్రభుత్వం కొన్ని వివరణలు చేసినందువల్ల పునః పరిశీలనకు భారత్ అంగీకరించింది.

ఆదుపరిపర్యటు అక్టోబర్‌లో ఖట్మండులో జరుగుతవని భారతమంత్రి తెలియజేశారు. ప్రతి అర్ధసంవత్సరం భారత్ — నేపాల్ల వాణిజ్య, రవాణా ఒప్పందం అమలు పరిశీలించబడుతుంది. ఆ సందర్భంగానే పై చర్చలు జరుగుతవి.

భారత్ సహాయంతో నిర్మాణమౌతున్న ప్రాజెక్టులు ఎంతవరకు వచ్చినవో అక్టోబర్‌లో పరిశీలిస్తారు.

శ్రీ స్వరణ్‌సింగ్ నేడుకూడా నేపాలీమంత్రులతో చర్చలు జరిపారు. భారత్ సహాయంతో రూపొందుతున్న ప్రాజెక్టులుగురించి చర్చ జరిగింది.

నేపాల్ ఆసక్తి

ఖట్మండూ, ఆగస్టు 24: ఇతర దేశాల సహాయంతో నిర్మాణ సూతున్న ప్రాజెక్టుల కంటె భారత్ సహాయంతో తయారవుతున్న వాటిని పదింతల సామర్థ్యంతో పూర్తి చేయించాలని నేపాల్ అభిలషిస్తున్నట్లు మంత్రిమండలి ఉపాధ్యక్షుడు, అర్థికమంత్రి అయిన శ్రీ సూర్యబహదూర్ థాపా నేడిక్కడ పేర్కొన్నారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో సంభాషణలు జరిపినమీదట శ్రీ థాపా విలేఖరులతో ముచ్చటిస్తూ భారత్ నేపాల్ల మధ్య సౌభ్రాతృత్వం, వాటి రాజకీయ ప్రాధాన్యతపై అభిలాషకు కారణమన్నారు.

ప్రాక్పశ్చిమ రహదారిలో కొన్నిభాగాలను భారత్ నిర్మించడంపై కూడా శ్రీ స్వరణ్‌సింగ్‌తో తాను చర్చించినట్లు తెలియజేశారు.

శ్రీ స్వరణ్‌సింగ్ రాకను హర్షిస్తూ నేపాలీ పత్రికలు సంపాదకీయాలు వ్రాసినవి: అన్ని పత్రికలు ప్రముఖంగా శీర్షికలు పెట్టినవి.

సునౌలీ—పొఖారా రోడ్డు 128 మైళ్ళ పొడవు వుంటుంది. క్రిందటి సంవత్సరం మహేంద్రరాజు భారత్ సందర్శించినప్పుడు రోడ్డు విషయమై శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ వాగ్దానాలు యిచ్చివున్నారు.

నిర్మాణానికి 10 లక్షల రూపాయల వ్యయమౌతుంది. ఖర్చువంతటినీ భారత్ భరిస్తుంది. ఈ ప్రాజెక్టువల్ల నేపాల్ పశ్చిమ మధ్య ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు వుండగలవు.

నేపాల్ పారిశ్రామికాభ్యుదయ కృషిలో కూడా సహకరించేందుకు భారత్ అంగీకరించింది. ఇందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికపై కోటి రూపాయల ఋణమివ్వడానికి గత ఫిబ్రవరిలో ఒక ప్రతిపాదన చేసింది,

ఋణానికి సంబంధించిన షరతులను తుదిపరి నిర్ణయించేందుకుగాను నేపాల్ నుంచి ఒక ఉన్నతాధికార ప్రతినిధివర్గం వచ్చేవెలో ఢిల్లీ రాబోతున్నది.

శ్రీ స్వరణ్‌సింగ్ కార్యక్రమం జయప్రదమైనట్లు యిక్కడ అనుకొంటున్నారు. నేపాల్‌కు భారత్ ఇంతవరకు నెలకు ఐదు ట్రక్కులు యిస్తున్నది. ఇకమీదట 20 యిస్తబోతున్నది.

గ్రీక్‌లోని ఒలింపియామంచి టోకియోకు ఒలింపిక్ పవిత్ర జ్యోతిని తీసుకొని వెళ్ళడానికి ఆగస్టు 20—వ తేదీన ఒలింపియావద్ద రిహార్సల్ జరిగినప్పటి చిత్రం.

—యు. పి. ఐ.]

విశాఖలో కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం

కంపెనీ డైరక్టర్లమండలి ఆమోదం: 1966 ఆఖరుకు ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 24: కోరమండల్ ఎరువుల కంపెనీ డైరక్టర్ల మండలి నేటి ఉదయం ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో రు 32½ కోట్ల ఖరీదైన కోరమాండల్ ఎరువుల కాంప్లెక్సు నిర్మాణానికి అనుమతించింది. విశాఖపట్నంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మింపబడుతుంది. రోజూ దాదాపు 1,200 టన్నుల ఎరువులను అమ్మటానికి, రవాణా చేయటానికి ఒక సంస్థ నృష్టింపబడుతుంది. ఫ్యాక్టరీ 1966 ఆఖరుకు ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

1965 మార్చి 31 వ తేదీవరకు వచ్చే ఎనిమిది నెలల్లో సుమారు 4 కోట్ల ఖర్చును, సుమారు 8 కోట్లు ఖర్చుపెట్టే ఒప్పందాల నిర్వహణకు డైరక్టర్ల మండలి ఆమోదించింది.

ఈ ఖర్చులో ఎక్కువభాగం విశాఖపట్నంలో నిర్మించబోయే ఫ్యాక్టరీ తాలూకు ఇంజనీరింగ్ పనులకు, నిర్మాణానికి వెచ్చింపబడుతుంది. ఆమోదింపబడిన రు 4 కోట్లలో ఇంజనీరింగ్ పనులకు, నిర్మాణానికి సుమారు రు 2 కోట్లు ఖర్చు పెట్టబడుతుంది. రు 8 కోట్లలో సుమారు రు 7 కోట్లు దీనికి ఖర్చు పెట్టబడుతుంది.

ఈ ఫ్యాక్టరీ 1966 చివరి మూడు నెలల్లో ఉత్పత్తిని ప్రారంభిస్తుం దనుకుంటున్నారు. కంపెనీ ఉత్పత్తిచేసే ఎరువుల్లో అధికభాగం ఆంధ్రప్రదేశ్‌లోనే అమ్మబడుతుంది. మిగతాది పొరుగురాష్ట్రాలలో అమ్మబడుతుంది.

డైరక్టర్ల మండలి సమావేశానంతరం ఒక ప్రకటనచేసింది. లండన్‌లో ఈ ఫ్యాక్టరీలో మూడు ముఖ్యోద్దేశాలు ఉన్నట్లు తెలియజేశారు, అవి (1) ప్రాథమికంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభ్యుదయాన్ని పెంచటం, తర్వాత పంట ఉత్పత్తిని పెంచటం (2) భారత్‌లో కొత్త పరిశ్రమను ప్రవేశపెట్టటం (3) భారత్‌లోనే దేశానికి కావలసిన ఎరువులను ఉత్పత్తిచేయటం: ఈ ఫ్యాక్టరీ సుమారు 700 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది, ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండేళ్లు పడుతుంది

నిర్మాణానికి సగటున 3,500 మందినుండి 6,500వరకు కార్మికులు కావలసిఉంటుంది.

అమ్మోనియం సల్ఫేట్ దిగుమతి కార్యక్రమం రచింపబడింది. 70,000 టన్నుల దిగుమతికి కోరమండల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతినికోరింది.

విశాఖపట్నం, కాకినాడల్లో గిడ్డంగులను సంపాదించటంలో సాయపడవలసి ఉంటుందని కంపెనీ ఆహారమంత్రిత్వశాఖకు సూచించింది. రోజుకు 11 కోట్లగాలన్ల ఉప్పునీరుతోపాటు, 20లక్షలగాలన్ల తాజానీరు, 26,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కంపెనీకి కావల్సిఉన్నది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్మండలి, నిర్మిస్తున్న విద్యుత్ ప్రాజెక్టులనుండి ఈ మొత్తంలో విద్యుచ్ఛక్తిని సంవరా చేయడానికి మాట యిచ్చింది.

ఆస్తిపన్నుసిబ్బంది: మరో ఏడాది కొనసాగింపు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23: ఆస్తి పన్ను ఎగవేత దార్లనుండి బకాయిలను రాబట్టుకునే నిమిత్తం వారంట్లు జారీ చేయటానికి కార్పొరేషను ఏర్పాటు చేసిన ప్రత్యేక సిబ్బందిని మరొక ఏడాది పాటు ఉంచటానికి స్థాయీ సంఘం నిర్ణయించుకున్నది.

ప్రత్యేక సిబ్బంది పని చేయటం వల్ల 1963—64 లో వసూలుచేయబడిన బకాయిలు రు. 60,66,685 వరకు పెరిగాయి. ప్రతి ఇన్‌స్పెక్టర్ రోజూ వారంట్లు జారీ చేసి బకాయిలను రాబట్టుకోవాలని ఆదేశాలు జారీ చేయబడినాయి.

బెనారస్‌లో విశ్వవిద్యాలయం

వారణాసి, ఆగస్టు 25: డిశంబరు 24న బెనారస్ విశ్వవిద్యాలయం స్వాతకోత్సవం జరుగుతుంది. ప్రధాని శ్రీ శాస్త్రి స్నాతకోపన్యాసం ఇస్తారు.

సెప్టెంబర్‌లో బర్మాలో స్వరణ్‌సింగ్ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24: భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సెప్టెంబరు 2 మొదలు 5 దాకా బర్మాలో పర్యటిస్తారు. బర్మా విదేశాంగమంత్రి ఆహ్వానంపై ఆయన ఈ కార్యక్రమం పెట్టుకున్నారు.

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి:

సంఘటనలకు సంపూర్ణ బాధ్యత పాకిస్తాన్‌దే

భద్రతామండలికి భారత్ స్పష్టీకరణ

సమితికార్యాలయం ఆగస్టు 24:

జమ్మూ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణివద్ద సంఘటనలు, ఉల్లంఘనలకు పూర్తిబాధ్యత పాకిస్తానుదేననీ, తనకుగల ఆత్మరక్షణ హక్కును తాను పూర్తిగా వినియోగించుకొంటుందనీ భారతదేశం భద్రతామండలికి తెలియజేసింది.

ఈ సంఘటనలను నివారించటం పాకిస్తాను చేతుల్లో వున్నదని అనీ, ఆ దేశం అంగీకరిస్తే ఈ విషయంలో ఒక 'పెద్ద మనుష్యుల' బడంబడిక చేసుకొనటానికికూడా తాను సిద్ధమనీ భారత్ తెలిపింది.

భద్రతామండలికి పాకిస్తాన్ జులై 27—న ఒక లేఖవ్రాస్తూ యుద్ధవిరమణ శ్రేణివద్ద గొడవ అంతకూ బాధ్యత భారతదేశందేనని తెలిసివున్నది. దానికి జవాబుగానే సమితిలో భారతదేశ స్థిరప్రతినిధి బి. ఎన్. చక్రవర్తి మొన్న 21—న ఒకలేఖను మండలి అధ్యక్షునికి వ్రాశారు. మండలి పత్రంగా అది ఇవ్వాళ విడుదలచేయబడింది.

పత్రంలోని ప్రధానాంశాలు: కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపి, ఆ దురాక్రమణను ఉపసంహరించుకొనటానికి విముఖంగావున్న పాకిస్తాన్ అసలు విషయాలను కప్పిపుచ్చి, అబద్ధాలు ప్రచారంచేయటం, తానేమో హింసించబడుతున్నట్లు అమాయకత్వం ప్రకటించటం ఆశ్చర్యకరమైన విషయమేమీకాదు.

జమ్మూ కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణివద్ద సంఘటనలను పాకిస్తాన్ కావాలని ఒక పద్ధతి ప్రకారం విడువకుండా పుష్టిస్తున్నది. ఈ పరిస్థితిలో తన ప్రజల రక్షణ తన ఆత్మరక్షణ విషయంలో తనకుగల బాధ్యతలను భారత్ విడనాడజాలదు. అయినా భారతపౌనికులు సంఘర్షణలు సాధ్యమైనంత తక్కువగా ఉండేటట్లు, పాకిస్తానీల దాడులను ముట్టడులను తిరగగొట్టటంలో సాధ్యమైనంత తక్కువ బలాన్ని ఉపయోగించేట్లు జాగ్రత్త వహిస్తున్నది.

అప్పుడప్పుడు పాకిస్తానీలు హతమారటానికి కారణమయే ఈ ఆత్మరక్షణ ప్రయత్నాలకు భారతదేశం దిగవలసిన పనిలేకుండాచేయటం పాకిస్తాన్ చేతుల్లోనే వుంది. యుద్ధవిరమణ ఒప్పందపు నిబంధనలను పూర్తిగా పాటించవలసిందని పాకిస్తాన్‌తన పౌనికులకు ఒక్క ఉత్తరువుచేస్తే చాలు. అక్కడ ప్రశాంతి ఏర్పడుతుంది.

ఈ సంఘటనలకు బాధ్యత ఎవరిదో సమితి ప్రధాన పరిశీలకుని నిర్ణయాలే చెబుతాయి.

పైగా ఉద్రిక్తతలను తగ్గించి, యుద్ధవిరమణస్థితి కొనసాగేటట్లు చేయటానికిగాను సమితి పరిశీలకుడుచేసిన నిర్ణయాలను పాకిస్తాన్ వ్యతిరేకించుతోందనేది కూడా గమనించాలి. పరిశీలకుని నిర్ణయాలు ఆధారంగా భారత్ ఈ సంవత్సరంలో ఇప్పటికప్పుడే 29 ఆధిక్యతలను పాకిస్తాన్‌కు పంపింది. ఇంకా కొన్ని ఆధిక్యతలను వెడుతున్నాయి.

పాకిస్తాన్‌పలెగాక భారతదేశం యుద్ధవిరమణ ఒప్పందాన్ని పాటించాలనీ, ఆ శ్రేణికి భంగం కలుగకుండా చేయాలనీ ఆసక్తితో వుంది. అక్కడ, ఆ చుట్టుప్రక్కలా ఎట్టి సంఘటనలూ జరగకుండా నివారించాలనీ, ఆరీత్యా సంభాషణలకు, సంప్రతింపులకు, సమాధానానికీ ఆటంకమవుతున్న వాతావరణాన్ని తొలగించాలనీ భారత్ కోరుతున్నది. ఇందుకై

సమితి పరిశీలకునితో సహకరించి సకల ప్రయత్నాలూ చేయటానికి సిద్ధంగావుంది.

సంఘటనలను నివారించుతామనీ, యుద్ధవిరమణ ఒప్పందం పాటించబడేటట్లు భారత ప్రభుత్వంతోనూ, సమితి సైనిక పరిశీలక బృందాలతోనూ సహకరించుతామనీ పాకిస్తాన్ ఒక 'పెద్దమనుషుల ఒడంబడిక' చేసుకొనటానికి ఒప్పుకొంటే చాలు.

ఈ సత్రంతోపాటు భారతదేశం పంపిన రెండు అనుబంధపత్రాలు కూడా ప్రచురించబడినాయి. వాటిలో ఒకదానిలో భారతప్రభుత్వ అధికేపణలకు జవాబుగా, సవ్యంగా ప్రవర్తిస్తానని పాకిస్తాన్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలు వున్నాయి. మంగళవారంనో ఈ సంవత్సరం మార్చి, జూన్‌నెలల్లో జరిగిన 11 ప్రధాన సంఘటనల వివరాలూ, వాటికి బాధ్యత పాకిస్తానుదేనని సమితి పరిశీలకులు ఇచ్చిన నిర్ణయాలూ వున్నాయి.

పంచాయతీ సమితుల అధ్యక్షుల ఎన్నిక

కర్నూలు, ఆగస్టు 25: కర్నూలు జిల్లాలో గిద్దలూరు పంచాయతీసమితికి శ్రీ భాస్కరరెడ్డి, బేస్తవారపుపేట సమితికి శ్రీ సి. వెంగయ్య, మార్కాపురం సమితికి శ్రీ జంకె. రామిరెడ్డి, ఎర్రగొండపాలెం సమితికి శ్రీ బాలకోటయ్యగార్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

పలుచోట్ల కమ్యూనిస్టుల సత్యాగ్రహం; అరెస్టులు

కలకత్తా, ఆగస్టు 24: ఇక్కడ కలెక్టరు కార్యాలయం ముందు 'సత్యాగ్రహం' చేసినందుకు నేటి మధ్యాహ్నం పోలీసులు 16 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేశారు' వారిలో అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ దుర్గాపదన్ సమాంతి కూడా ఉన్నారు.

బీహార్ ముజఫర్‌పూర్‌లో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిరసనగా ప్రారంభించిన అయిదవ రోజున 'సత్యాగ్రహం' తాలూకు మొదటి రోజున కమ్యూనిస్టు నాయకుడు స్వామి కుమారానంద్ ఎం.ఎల్.ఏ. నాయకులుగాఉన్న 31మంది కమ్యూనిస్టుకార్యకర్తలను అరెస్టు చేశారు. కారకర్తలుపూర్తేంపు జరిపారు. రాష్ట్ర శాసనసభ ఆవరణ వెలుపల వారిని అరెస్టు చేశారు.

గ్వాలియర్‌లో నిన్న రాష్ట్ర శాంతికి ఉపద్రవాన్ని కలిగిస్తున్న ఆరోపణపై భారత రక్షణ నిబంధనలలోని 30 వ సెక్షను కనుసరించి నగర పోలీసులు ఏడుగురు కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వారిలో పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు శ్రీ రామచంద్ర నర్వతే, గ్వాలియర్ పురపాలక కాకార్పొరేషనులోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ మోతీలాల్ శర్మ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీహరివారాయన్ ఉపాధ్యాయ ప్రభృతులు ఉన్నారు. ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలను అంతగొండి తవాన్ని నిరసిస్తూ రేపటినుండి ధాన్యం బజారు వద్ద కలెక్టరు కార్యాలయం వద్ద పికెటింగు జరుపుతామని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

సేలంలో నేడు కలెక్టరు కార్యాలయం ముందుస్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ముందు పికెటింగు జరపబానికి ప్రయత్నించినందుకు ఢాంగే వర్గానికి చెందిన 71 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. కమ్యూనిస్టు పార్టీ మితవాదవర్గం నాయకుడు శ్రీ జి. శామ్యూల్‌తో పాటుమితవాద వర్గ కమ్యూనిస్టులు 34 మందిని అరెస్టు చేశారు.

దక్షిణ రైల్వే

మీ పేరుతోనే వ్యవహరించండి!

కష్టములను కొని తెచ్చుకోవద్దు!!

మీరు రైలులో ప్రయాణము చేస్తున్నప్పుడు మీ సీటు మీ పేరులోనే రిజర్వు చేసుకొనండి. మరొకరి పేరులో రిజర్వు చేయబడిన టిక్కెట్లమీద యెప్పుడూ ప్రయాణము చేయవద్దు. అలాచేస్తే కఠినంగా శిక్షింపబడగలరు - అంటే, దాదాపు రు. 250/- వరకు జరిమానా మరియు 3 నెలల వరకు జైలు శిక్ష విధింపబడవచ్చును.

మద్రాసు—3. || చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

నా అవకాశాన్ని ఎవరు పొట్టన పెట్టుకున్నారు?

ఎట్టకేలకు నాకు ఇంటర్‌వ్యూకు పిలుపు వచ్చింది. నాలో ఆశాజ్యోతి తిరిగి అంకురించింది. నౌకరీ కోసం గాలిస్తూ నేను ఎడతెగకుండా పడేపాట్లు బహుశః ఇందులో ఆఖరేమో. నా కుటుంబం వేచియున్న అదృష్టం ఇదే కావచ్చు.

నేను రైలెక్కాను. కాని, నా దురదృష్టం, సకాలంలో హాజరు కాలేకపోయాను. ఏవో కుంటి కారణాలతో ఎవరో గొలుసు లాగారు, మరి నా అవకాశం అడుగంటి పోయింది.

అలారం గొలుసును తప్పని సరైనప్పుడు మాత్రమే లాగండి

తూర్పు రైల్వే
ఆగ్నేయ రైల్వే

PRO/ER/SR—6

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ తదియ 1964 సం॥ ఆగస్టు 26 బుధవారం
బు॥ తదియ వ. 9-46; ఉత్తరాభాద్ర వ. 11-41; వర్జ్యం రా. 11-27 ల 1-1 కు.
బ॥ చవితి ఆగస్టు 27 గురువారం
గు॥ చవితి వ. 8-38; రేవతి వ. 11-15; వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్పియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ తదియ
బుధవారం

నదీ జలాలు

కృష్ణా, గోదావరీ జలాలకు సంబంధించిన తగాదా ఇప్పటిది కాదు; దాదాపు ఒక పుష్కరం నుంచి కొనసాగుతున్నది. 1951 లో కుదిరిన ఒప్పందం ప్రకారం, అప్పుడు పంపిణీ జరిగిన పద్ధతిని అనుసరించి 20 ఏళ్ల దాకా దానికి కట్టుబడివుండాలి. తగాదా ఏదైనా వుంటే ఆతర్వాతనే పెట్టాలి; అయితే, మన ప్రజాస్వామ్యంలో అటువంటి ఒప్పందాలకు విలువ ఏమీ వున్నట్లు తోచదు. దాన్ని గురించే పేచీ వచ్చింది; గుల్జారీ సంఘం అంటూ ఒకదాన్ని నియమించారు; ఆ సంఘం సూచనల మేరకు కొత్త పంపిణీలు, కొత్త ఏర్పాట్లు జరిగాయి. కనీసం ఆ ఏర్పాటైనా కొనసాగుతుందనుకుంటే, అందుకూ అస్కారం కన్పించడం లేదు; తిరిగి తగాదా వచ్చింది. ఈ తగాదాలో మొత్తనివాణ్ణి ఒత్తివేద్దామన్న ఒక దురంతపద్ధతి కనిపిస్తున్నది; ఇది ఎంతమాత్రం సహించరాని విషయం.

ఈ తగాదా సాగుతున్న పద్ధతిమాన్తే, కేంద్రప్రభుత్వం కూడా గట్టిగా వ్యవహరించక, న్యాయాన్ని చూడక, దీన్ని ఎంతకాలం సాగదీస్తే అంత మంచిదన్న అభిప్రాయాన్ని పెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు తోస్తుంది. గుల్జారీ సంఘం సిఫార్సులపై తన నిర్ణయాలు ఏబుటో కేంద్రప్రభుత్వం ప్రకటించి అవ్వడే చాలాకాలమైంది. ఆ నిర్ణయాలను ఆయా రాష్ట్రాల చేత ఒప్పించలేకపోగా ఒప్పుకున్న రాష్ట్రాలను ఇబ్బందిపెడుతున్నది. కేంద్రప్రభుత్వం తన నిర్ణయాలను ప్రకటించినప్పుడు నాగార్జునసాగర్ నిర్మాణాన్ని కూడా కొనసాగించడం తమకు ఇష్టంలేదని మైసూరువారు అన్నారు. ఈ నాగార్జునసాగర్ విషయంలో కేంద్రప్రభుత్వంవైఖరిని అప్పటినుంచి పరిశీలించుకుంటూ వస్తే, వారి విధానం ఈ ప్రాజెక్టుపట్ల తాత్సారంతో, అశ్రద్ధతో కూడిందిగా వున్నట్లు ద్యోతకం అవుతుంది. ఈ ఒక్కవిషయాన్ని కాబట్టి ఈ తగాదావల్ల ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనేగాక అఖిల భారతదేశంలో ఆహార అధికోత్పత్తికృషికి ఎంతదెబ్బ తగులుతున్నదో ఏ మాత్రం విజ్ఞత వున్నవారైనా గ్రహిస్తారు.

ఇప్పుడు ఈ తగాదాను పరిష్కర్తృత్వానికి పెట్టాలని ఒకరు, మాకు ఇప్పుడు ఏర్పడిన నీటికన్నా ఎక్కువ ఇవ్వకపోతే, మేము దీన్ని ఆమోదించేది లేదని మరి ఒకరు, అంటున్నారు. కాని కేంద్రమంత్రి డా॥ రావు మాత్రం ఇంకా ఈ సమస్య ఏదో సవ్యంగా పరిష్కారంకాగలదనే ధైర్యాన్ని వ్యక్తంచేస్తున్నారు. ఏధైర్యంతో వారు ఆమాట అంటున్నారో తెలియదు; సమస్య పరిష్కారం అయితే మంచిదే; ఎవరికీ నష్టం లేని పద్ధతిలో పరిష్కారం కావాలి. కాని ఇటీవల ఢిల్లీలో జరిగిన మంతనాల అనంతరం కూడా మైసూరు, మహారాష్ట్ర ప్రతినిధులు తమతమ పూర్వపు వాదాలనే పునరుద్ఘాటించడం వల్ల, సమస్య సామరస్యంగా పరిష్కారం కాగల అవకాశం వున్నదా అనే అనుమానం కల్గుతుంది.

ఈ తగాదాలో మరొక విచిత్రంకూడా వుంది. పంపిణీ పద్ధతివిషయంలో ఆంధ్రప్రదేశ్ వాదాన్ని మైసూరు, మహారాష్ట్రాలు ఒక్క మాటమీద తిరస్కరిస్తున్నాయి. కృష్ణ నీటిని పశ్చిమముఖంగా మళ్లించడం విషయాన్ని ప్రతిఘటించడంలో మైసూరు ఆంధ్రప్రదేశ్‌తో ఏకం అవుతున్నది. ఈ విషయంలో కేంద్రంవైఖరి ఇంతవరకు స్పష్టంగా తేలలేదు. ఇట్లా ఈ తగాదా నాలుగు స్తంభాల ఆటగా, పరిష్కారం దుస్సాధ్యంగా కొనసాగుతున్నది.

దీన్ని సాగదీస్తే దేశంలో అధికోత్పత్తికి తీరనినష్టము, ఆఘాతము సంప్రాప్తం అవుతాయి ఇది ఇట్లా అని కేంద్రానికిగాని ఆయారాష్ట్రాలకుగాని తెలియని విషయంకాదు. సాంకేతికవ్యవహారంలో రాజకీయ తంత్రం ప్రవేశించింది. అందువలనే ఇది అనుకున్నట్లు పరిష్కారం కావడంలేదు.

ఈ పరిస్థితిలో కేంద్రం అనుసరించదగినమార్గం ఒక్కటే. అది 1951 ఒప్పందంలో పేర్కొన్న పద్ధతిని అనుసరించడం; అంటే ఆ ఒప్పందంలో పేర్కొన్న సంవత్సరాల కడువు గడిచిన అనంతరమే ఈ జలాలపంపిణీపై పునఃపరిశీలనకు పూనుకోవడం; ఆ గడువుకూడా దగ్గరలోకి వచ్చింది. ఈలోగా పూర్వపు ఏర్పాట్లతోగాని, లేక తాత్కాలికమైన ఇతర ఏర్పాట్లతో గాని పనులు జరిగేట్లు చూడాలి. అంతేగాని ప్రారంభం అయిన పనులే మొండికెత్తేవిధంగా వ్యవహరించడం దేశాభివృద్ధిని, ముఖ్యంగా ఆహార సమస్యను దెబ్బతీయడమే అవుతుంది.

నాగరాష్ట్రంలో యుద్ధ విరమణ

సెప్టెంబర్ 6 న ఆనందోత్సవాలు

ఇంఫాల్ (మణిపూర్), ఆగస్టు 24 : సెప్టెంబరు 6 నుంచి నాగరాష్ట్రంలోను, మణిపూర్‌లోను యుద్ధవిరమణ అమలు జరుగనున్న సందర్భంలో ఆ రోజును— సెప్టెంబరు 6 భారతదేశం అంతటా 'ఆనంద పండగ సమర్పణ' దినోత్సవంగా పాటించవలసిరిదిగా కోరుతూ నాగరాష్ట్ర శాంతిరాయబార బృందం నేడొక ప్రకటన చేసింది.

శాంతిబృందం నాయకులు— అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్‌చాలిహా సర్వోదయనాయకుడుశ్రీ జయప్రకాశ్ నారాయన్, రెవరెండు మైకేల్‌స్కాట్ ఈ ప్రకటన పత్రంమీద సంతకాలు చేశారు. యుద్ధ విరమణ కాలాన్ని మొదట్లో ఒకమాసం చక్కని వినియోగించుకునని, నాగ సమస్యకు ఒక గౌరవప్రదమైన పరిష్కారాన్ని సాధించటానికి కృషిచేయవలసినదిగా ఈ నాయకులు, ప్రభుత్వాన్ని, నాగ నాయకులను కోరారు. పోరాట సమయంలో చెల్లాచెదరై విడిపోయిన అనేక కుటుంబాలు తిరిగి కలుసుకోటానికి ఈ యుద్ధవిరమణ కావలసినంత అవకాశాన్నిస్తుందని ఈ ప్రకటన పేర్కొన్నది.

సాహే, షీలూ ఆవోల ఢిల్లీ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : నాగ విద్రోహ నాయకులతో జరగనున్న శాంతి చర్చలపై భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే నిమిత్తం, అస్సాం, నాగరాష్ట్రాల గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్, ఈ వారాంతంలో ఇక్కడికి రానున్నారు.

నాగరాష్ట్ర ముఖ్యమంత్రి నైషీలూ ఆవో గూడా ఇదే పనిమీద ఢిల్లీ రావచ్చునని భావిస్తున్నారు.

నేపి లడక్ -2

మన సైనికుల నైతికబలం

ప్రపంచకతంవలె ప్రకాశిస్తున్న పాంగ్‌కాంగ్ సరస్సు నీటిని పర్యవలోకిస్తున్న తుకాంగ్ ప్రాంతపు పర్వతం పై నిలబడి ఒక యువక సైనికోద్యోగి "లడక్ ఎలా ఉన్నది?" అని నన్ను ప్రశ్నించాడు.

"ముగ్ధ మనోహరంగా ఉన్నది" అని నేను జవాబు ఇచ్చాను.

ఆ యువకుడు వింతగా నాకేసి చూశాడు.

లడక్‌లో ప్రకృతి మీకు విచిత్రమైన రూపంలో ప్రత్యక్షమవుతుంది. మీరు ఉండే చోటేమిటూ విడివైన కొండగుట్టలు కనబడుతూ ఉంటాయి. ఈదరగాలులు అడ్డు లేకుండా చలిని రేకెత్తిస్తూనస్తూఉంటాయి. అప్పుడప్పుడు ప్రధాన రస్తాలను, చూర్ణమవుతున్న పర్వతాలు అడ్డు తగులుతూ ఉంటాయి. ఆకాశంలో తారట్లాడే మేఘమాలిక మరొక రోజు టపా రాకపోవచ్చుననే సంగతిని జ్ఞప్తికితెస్తూ ఉంటుంది. గొంతెత్తితే అది పర్వత శిఖరాలమీదుగా వెళ్ళి భీకరంగా ప్రతిధ్వనిస్తుంది. లడక్ అత్యంత ధైర్యవంతుని కూడా భయ పెట్టగలదు. కాని భయపెట్టరు, ఇప్పుడింక అటువంటిదేమీ లేదు. లడక్‌ను ఇంచుమించు మచ్చిక చేసుకోవటం జరిగింది. ఆపదలు మాత్రం కొన్ని ఇంకా ఉండిపోయాయి.

మన సైనికులు విడిది ఉన్న ఎత్తులోల్లో రక్షణకు తోడ్పడుతున్న భావం, తొలి అనిశ్చిత స్థితిని విజయవంతంగా దాటుకున్న విజయోత్సాహం విస్తృతంగా కనబడుతుంది. సముద్ర మట్టానికి 17,600 అడుగుల ఎత్తున కల్ లేపీ ఉండవు; శనివారపువినోదరాత్రులుఉండవు, చుట్టూ పర్వతాలతో బంధింపబడి ఉన్న ఈ లోకంలో ఉల్లాసమనేది కాని, ఆకర్షణ అనేది కాని రవ్వంత కూడా కనబడదు. అయితే ఉన్నట్లు ఉండి ఒక చలి రాత్రి భోజనశాలలో ఒక అధికారి ఉత్సాహంగా కుర్చీలోనుండి క్రిందికి దూకి 'ఇవాళ శనివారం రాత్రి' అని ప్రకటించవచ్చును. దానితో కుర్చీలు, బల్లల నన్నిటినీ వెనక్కి నెడతారు. కొద్ది సేకండ్లలో అంతా కులాసాగా కాలక్షేపం చేసే ధోరణిలో పడిపోతారు. లడక్ లోపలి ప్రాంతంగుండా 600 మైళ్ళదూరాన్ని పదిరోజులపాటు ప్రయాణం చేసి వెళ్ళినప్పుడు నేను ఇటువంటి కులాసా కాలక్షేపాన్ని ప్రత్యక్షంగా చూసి ఉన్నాను.

ఫోటోగ్రాఫరు, నేను మూర్యుడు కొండ వాటుకు మాయమవటం, సూర్య కిరణాలలో ధూళి సుడులు తిరగటంచూశాం. ఆ కొండ సానువుపై వరుసలు వరుసలుగా దాదాపు 300 మంది సైనికోద్యోగులు— ఆఫీసర్లు, జె.సి.వోలు, ఎన్. సి. వో. లు కూర్చుని ఉన్నారు. వారికి సైనిక విషయాలపై ప్రసంగం యిస్తున్నారు. ప్రదర్శించి చూపుతున్నారు. ఆ వ్యవహారం రాత్రి 9 గంటలకు పూర్తి అయినది. మేము వెంటనే ఒక శిబిరాయ ప్రాంతంలో ఎత్తున ఉన్న శిబిరానికి దారి తీశాం.

నా ప్రక్కనే కూర్చున్న కెప్టెన్ ఏవో తిరగవేస్తూ తొందరగా ఏవేవో లెక్కలు వేసి. అది శనివారం రాత్రి అని కనిపెట్టారు. అది చాలు.

అందరూ ఉత్సాహంతో ముందు కొచ్చారు. ఒక పెట్టెనెంట్ బ్యాటరీతో పనిచేసే గ్రామఫోనును ఇనతలకులాగి ఒక రికార్డు వేశారు. ఆఫీసర్లు ఎవరంతట వారే లేని నాట్యం చేయటం ప్రారంభించారు. ఇదంతా కొంచెం విషాదమైన అనుభూతిగా తోచవచ్చును. కాని అది 'అద్భుతమైన నైతిక ధార్ఢ్యాన్ని' సూచిస్తున్నదని కలొనెల్ చెప్పారు.

"చలి రాత్రి 15,000 అడుగుల ఎత్తున నాట్యం చేయగల్గితే ఎవరూ మా నాళ్ళ నైతిక ధార్ఢ్యాన్నిగూర్చి ఆందోళన చెందవలసి నవసరంలేదు" అని ఆయన అన్నారు: కియరీలో ఒక జారుడు కొండపై అంతకు ముందు మాకు ఇదేమాదిరిభావం గోచరించింది. అక్కడ ఒక సాయంత్రం గూర్కా సైనికులు, 'ప్రేమ భోజనాలయ' అని పేరు పెట్టుకున్న ఒక భోజన శాలలో వేడి తేనేటిని త్రాగుతూ, ప్రేమగీతాలు పాడుతూ, ప్రక్క వాయిద్యాలుగా డబ్బాలు వాయిస్తూ ఉల్లాసంగా గడిపారు.

భవానీపూర్‌కు చెందిన మెట్రిక్ ఉత్తీర్ణుడైన నాయక్ కమల్ కిషోర్ మరొక విశిష్టమైన ఉదాహరణ. టాంగ్‌స్టేలోని ఆతని చౌకీవద్దకు నేను కొండ ఎక్కి వెళ్ళినప్పుడు అతడు ఇనుక సంచుల గుట్టపై కూర్చుని ఉన్నాడు. అతనికి మైలు దూరంలో మరొక ప్రాణి ఏదీలేదు. అతనికి అక్కడి ఇబ్బందులు పూర్తిగా తెలుసును. అయితే వాటికి అతడు భయపడటంలేదు. విశేషమైన చురుకుగల యువకుడు. 30 నిమిషాల తర్వాత అతడు మెల్లిగా శ్రేలు పైకెక్కి ఒక కొండ పైపుకు చూపించాడు. "ఆ కోటను దాదాపు 130 సంవత్సరాలక్రితం జనరల్ జోరావర్‌సింగ్ నిర్మించాడు. ఆయనకు ప్రాణ నాయువుకాని ఏ. ఎస్. పి. (ఆర్మీ సప్లయ్ కార్ప్స్) కాని లేవు. అయినప్పటికీ ఆయన ఈ ప్రాంతాలను జయించాడు" ఈ కథను కమల్ కిషోర్ కలొనెల్ చెప్పగా విన్నాడు. అది అతడిపై గాఢమైన ముద్ర వేసింది.

లడక్‌లోఉన్న పరిస్థితులను సర్దుకుని ఉండగల అవకాశాలు తక్కువని శంకించే వారికి అధికారులు అక్కడ బాగా బ్రతుకుతున్న ఎలుకలు, పక్షులను ఉదాహరణగా చూపిస్తారు. "అవి ఇక్కడ జీవిస్తూఉండగా లేనిది, మన మెందుకు ఉండలేం?" అని అధికారి తమ క్రింద పనిచేసే జవాన్లను ప్రశ్నిస్తారు. అయితే అధికారులు ఈ విషయాన్ని మరీ తేలికగాచేసి చూస్తూ ఉండవచ్చును. జవాన్లు ఢిల్లీలోఉన్నా, కలకత్తాలో ఉన్నా, లడక్‌లోఉన్నా వారికి కొన్ని ప్రాతిపదిక అవసరాలు, కొన్ని ఉమ్మడి చిత్తవృత్తులు ఉంటాయి. ఇవే మన ఉత్తర నరిపాద్దులను కావలి కాస్తున్న జవాన్ల మధ్య విరిశే నిస్పృహలను, తీవ్రమైన ఒంటరితనంతో బాధ పడుతున్న భావాన్ని కల్గించవచ్చును.

వేళకురాని ఉత్తరాలు

లడక్‌లో మనో నిశ్చయాన్ని పడలించ చేయటానికి దోహద మిచ్చేవి టపా ఆలస్యంగా రావటం, సైనికులను అక్కడి నుండి తరలించటానికి నమ్మదగిన సౌకర్యాలు లేకపోవటంవంటి సూక్ష్మమైన చిక్కులు. ఆ ఎత్తులోని గాలి బాధలను తీసుకుని వస్తుంది. అయితే జవాన్లు ఆ వాతావరణానికి అలవాటు పడతారు. టపా రాకపోవట మవేది జవాన్ల మొట్ట మొదటి సమస్య. ఉత్తరాలు రాకపోవటం మానసిక కల్లోలానికి, ఒంటరి పాటుకు దారి తీస్తుంది. అది మానసికమైన పతనానికి కూడా దారితీయవచ్చును. కొందరి విషయంలో ఉత్తరాలు చేరకపోవటం, ఇతర అంశాలవల్ల ఒంటరితనం అధికమై ఆ జవాన్లు ఉగ్రులుగా తయారైనారు.

అధికారుల భోజనశాలల్లో లేక జవాన్ల భోజన సావడులలో ఉత్తరాలు సకాలంలో అందకపోవటంవల్ల కలుగుతున్న నిరాశా నిస్పృహలను నేను చూడగల్గాను. చుసుల్‌లో ఒక యువక అధికారి (జూలై మూడో వారంలో జరిగిన సంగతి) తనకు అప్పుడే జూన్‌నెల ఉత్తరాలు వస్తూ ఉన్నాయని చెప్పారు. ఇంకో స్థావరంవద్దఉన్న జవానుకు ఆరు వారాలబట్టి ఉత్తరమే రాలేదు. ఎవరూ వారికి ఉత్తరాలు వ్రాయరనికాదు. వారికి రావలసినప్పుడు ఉత్తరాలురావు. ఎప్పుడో ఒకప్పుడు విమానాల ద్వారా టపాలను చేరవేస్తూ ఉంటారు. సాధారణంగా వాతావరణం బాగుండనికారణంవల్ల అలా జరుగుతూ ఉంటుంది. తర్వాత వాటిని వారికి తీసుకునివెళ్ళి యిచ్చే సౌకర్యాలు తక్కువ. సక్రమంగా ఉత్తరాలను అందచేయటానికి సైన్యం చర్యలు తీసుకుంటున్నది. అయితే లడక్ పేరు మోసిన చంచల వాతావరణానికి వారింకా జవాబు కనుక్కోలేక పోయారనేది స్పష్టమవుతున్నది.

రోడ్డు మీదుగా సులువుగా వెళ్ళలేని ప్రాంతాలలో ఒకటి లేక రెండు హెలికాప్టర్లను కేవలం టపాలను కిందికి జారవిడిచే పనికి మాత్రమే ఏర్పాటు చేసుకుంటే ఈ మానసికక్రమలో చాలా భాగాన్ని తప్పించవచ్చును. అయితే హెలికాప్టర్లు అందుబాటులో లేవని నాకు చెప్పారు. నేను లెహ్‌లో ఉన్నప్పుడు అక్కడ రెండు రోజులపాటు హెలికాప్టర్ లేనేలేదు. గాయపడిన ఒక సైనికుని తీసుకుని వెళ్ళవలసిందిగా దార్బక్ ప్రాంతంనుండి అత్యవసరమైన వర్తమానం రాగా దానిని నిర్లక్ష్యంచేసి వూరుకున్నారు.

అత్యవసర సమయంలో వెంటనే తనను అక్కడనుండి తీసుకుని వెళ్ళారని నిశ్చయంగా అనుకోలేని జవాను మానసికంగా మంచి స్థితిలో ఉండలేడు. అయితే అతని మానసిక స్థితి ఆధా లేనందుకు ఎంతైనా బుణపడి ఉండవలసి ఉంటుంది.

అధికారులు, జవాన్ల సందేశాలను టేపు రికార్డుచేసి వాటిని రేడియోలో వినిపించే పథకం సంతృప్తికరంగా పని చేసినట్టు కనబడదు. సైన్యానికి యివ్వబడిన టేపు రికార్డర్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. అవి వారి అవసరాలను ఎంతమాత్రం తీర్చలేక పోతున్నాయి. మరొక కారణం— కాశ్మీర్ రేడియో—ఈ సందేశాలలో పెక్కింటిని కాశ్మీర్ రేడియో ప్రసారం చేస్తుందని నాకు చెప్పారు. అన్ని ప్రాంతాలకు వినబడదు.

యుద్ధ కృషిలో పౌరుల ఆసక్తి బాగా తగ్గిపోతూ ఉండటం జవాన్లపై దెబ్బ తీస్తున్నదని అనేకమంది అధికారులు అంటున్నారు. వారు తమ స్వంత ఇబ్బందులను గురించి మాట్లాడటంలేదు. జవాన్ల నైతిక ధార్ఢ్యంపై పౌరుల ఆసక్తి తీసుకుని వచ్చే విష పరిణామాలను గూర్చి వారు మాట్లాడుతున్నారు. అత్యవసర పరిస్థితి ఇంకా ఉన్నది. అయినా జిల్లా అధికారులలో ఇటీవల జవాన్ల ప్రయోజనాలను అలక్ష్యం చేసేటటుగంటి ధోరణి పెరిగిందని ఒక అధికారి అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జిల్లా అధికారులు యుద్ధరంగంలో ఉన్న జవానుపట్ల సానుభూతి లేకుండా ప్రవర్తించిన దృష్టాంతాలు కొంది సందర్భాలను నాకు వివరించారు. ఒక సందర్భంలో ఒక జిల్లా అధికారి ఒక జవాను తిరుపున అతడి కమాండింగు ఆఫీసరు పంపిన రెండు ఉత్తరాలు అందిన విషయాన్ని కూడా తెలియచేయలేదు. ఈ జవాను కోరేదల్లా తనపై ఆధారపడిన ఒకే ఒక వ్యక్తి తన తల్లిని ఒకానొక భూమి తగాదా విషయంలో బంధువులెవరూ పీడించకుండా చూడాలని మాత్రమే. "ఇటువంటి సందర్భాలలో ఏం చెయ్యాలో తెలియదు మాకు. అట్టి పరిస్థితిలోఉన్న జవానును ఏవిధంగా పోదార్చాలో బోధపడదు. వ్యవహారాలు సర్దుబాటు చేసుకు రావటానికి అతడికి సెలవు యిచ్చి పంపవచ్చుననుకోండి. కాని దానికి అంతం ఉండదు. పైగా మా రవాణా సమస్యలకు మరొక దానిని జోడించటంమవుతుంది" అని ఆ అధికారి చెప్పాడు.

ఇటు తుకాంగ్‌లో మాకు లడక్‌లో ఎలా ఉన్నదని ప్రశ్నించిన సైనికుడు కూడా ఉన్నాడు. ఈ రోజుల్లో కానుకలు పంపటాన్నిగూర్చి, కళాకారుల రాకను గురించి వారి కేమీ వినవడటం లేలేదుకనని? ఆ ఆవసర పరిస్థితి ముగిసిందనే మాట నిజమా? ఏమైనా నిజమైతే కావచ్చుకాని జవాన్లకు మాత్రం కాదు. వారికి ఏదీ మారలేదు. లడక్ ఇప్పటికీ 1962 లో మాదిరిగానే నివాసానికి అయోగ్యమైనదిగా ఉన్నది.

ఆ సైనికుడు చెప్పిన దానిలో నిజం చాలా ఉన్నది. లెహ్‌లో ఒక సినిమా హాలు, మరొకచోట వెరొక సినిమా హాలు తప్పించి అక్కడ వినోద కాలక్షేపాని కేమీలేదు. అప్పుడప్పుడు సంచార సినిమా దళాలు అన్ని ప్రాంతాలకు పంపిస్తూ ఉంటారు. అయితే చాలావరకు వీటిల్లో పాత హిందీ చిత్రాలను ప్రదర్శిస్తూ ఉంటారు. వీటిలో కొన్ని ఏడేళ్ళ క్రితం చూసినవే. ఆ గస్థావరాలలో ప్రదర్శించటానికి కొత్తగా విడుదలయే ప్రతి చిత్రానికి ఆదనంగా ఒక పింటు లేక రెండు పింట్లు తీసి సమర్పించాలని ప్రభుత్వం నిర్మాతలను ఎందుకు ఆదగరాదని లడక్ అధికారి ఒకరు ప్రశ్నించారు.

శీతాకాలపు అవస్థలు

లడక్‌లో ఎవరూ, అందులో సైనికులు అసలే ఆరోగ్యాన్ని గురించి భయపడరు. అయితే దీర్ఘమైన శీతాకాలపు మాసాల్లో పరిస్థితి దుస్సహంగా ఉంటుందని వారు వప్పుకుంటారు. చలికాలంలో చలి ఎముకలను కొరుకుతుంది. వేసవిలో లడక్ ఎత్తులో ఉన్నది. పంజాబులోని రోహ్‌తక్‌లో, బెంగాల్‌లోని భవానీపూర్‌లో లేక వెచ్చని దక్షిణ ప్రాంతంలోని బెంగుళూరులో ఉన్నది జవాను యదార్థంగా పట్టించుకోడు. ఆ పనియందే అతడు చిగిన గుడ్డ ముక్కను సుంద్రంగా చుట్టి బంతితా తయారు చేసి, దానిని గట్టిగా కడతాడు. దానిని కర్ర చేక్కతో కొడుతూ అతడు అమెరికన్ బేసబాల్‌ను తన స్వంత పద్ధతిలో ఆడుకుంటాడు. ఇతర సమయాల్లో అతడు కబడ్డీ, వాలీబాల్ ఆడుకుంటాడు. కాని అక్టోబరు, ఏప్రిల్ నెలల మధ్య చేయవలసిందేమీ ఉండదు. ఏమీ పాటూలేని ఈ సుదీర్ఘ వ్యవధిలో ఒంటరితనం దుర్భరంగా తయారవుతుంది. దానితో మానసికమైన బెడదలు ఉత్పన్నం కావటం మొదలవుతుంది.

ఉన్నత ప్రదేశంలోని సమస్యలకు సైన్యం కనుగొన్నట్టు స్పష్టమవుతున్నది. లేదా సైన్యం వాటిని కనిపెడుతూ ఉన్నది. గత మూడేళ్ళలో పరిశోధన బృందాలు ఉన్నత ప్రదేశంలో సైనికుడి జీవితానికి సంబంధించిన దాదాపు 150 వేర్వేరు ప్రాజెక్టులపై పరిశోధనలు జరిపాయి. వీటిలో ముఖ్యమైనది 'హైపోక్సియా'. ఇది పర్వత ప్రాంతపు అస్వస్థతను తీసుకుని వస్తుంది. శారీరకంగా పని చేసే శక్తిని తగ్గిస్తుంది. తర్వాత చలికి సంబంధించిన మామూలు సమస్యలు—వాటిలో మంచు కొరుకుడు ఒకటి—ఇవి ఒంటరితనం, చిరకాల ఎడబాటు ఫలితంగా వస్తాయి. ప్రాథమిక నిర్ధారణలమేరకు కొన్ని సూచనలను చేసి యున్నప్పటికీ ఈ పరిశోధకులు ఖచ్చితమైన మార్గాన్ని దేన్నీ ఇంకా సూచించలేదు.

ఈ ప్రాజెక్టులలో ఒకటి ఉన్నత ప్రదేశపు వాతావరణానికి తొందరగా అలవాటు పడేట్టు చేయటానికి ఉద్దేశింపబడింది. శీతలవాయువు వల్ల కలిగే అవస్థలకు సంబంధించిన ప్రాజెక్టు కూడా ఉన్నది.

శారీరకమైన సామర్థ్యంపైన ఉన్నత ప్రదేశం ఎటువంటి ప్రభావాన్ని చూపుతుంది. జవాను శారీరకంగా ఆ వాతావరణాన్ని పోర్చుకునే శక్తిని ఎలా పెంచాలనే విషయాలపై ప్రయోగాలు జరుపబడుతున్నాయి. కొన్ని టిటమిన్లను ఎక్కువగా తీసుకోవటంవల్ల శారీరక సామర్థ్యం క్షీణించకుండా అడ్డుకోవచ్చునని తెలిసింది. ఒంటరితనం, ఎడబాటు మానసికంగా ఎటువంటి పరివర్తనాన్ని తెస్తుందో మదింపు చేయటానికి పరిశోధనలు జరుగుతున్నాయి

ఈ పరిశోధనలు, ఇతర పరిశోధనల ఫలితాలల్లో విస్తృతమైన మేలు చేకూరగలదని భావిస్తున్నారు. ఖచ్చితమైన నిర్ధారణలకు వచ్చిన వెంటనే సేవా ధర్మ నిర్వహణలో ఒక్కొక్కసారి ఎంతెంత దూరం చొచ్చిన పర్యటించారి. ఉన్నత ప్రదేశపు ఇబ్బందులను తట్టుకొనడానికి ఎటువంటి ఆహార పదార్థాలు అవసరం మున్నగు వివరాలను శాస్త్రీయంగా పరిష్కరించుకోవటం సాధ్యం కావచ్చు. లడక్‌లోని యంత్రాంగానికి ఉంటున్న అత్యధికమైన రాపిడికి సంబంధించిన సమస్యకు కూడా పరిష్కారం లభించవచ్చును.

లడక్‌లోని జవానుకు సంబంధించినంత వరకు అతడు ఈ పరిశోధనల తాలూకు నిర్ధారణలకు ఆత్రతగా ఎదురు చూస్తున్నాడు. ఇవి ఆ డికి, తదనంతర కాలంవారికి పరిస్థితులను సులభాయాసంగా తీర్చిదిద్దుతాయి. సులభాయాస పరిస్థితులు లేకపోయినప్పటికీ అతడు తన కర్తవ్యంలోని తీవ్రతను పూర్తిగా గుర్తించాడు.

మీకు ఇందులో ఏమైనా సందేహం ఉంటే లెహ్‌లో సిబ్బంది ఉన్నతాధికారి ఒకరు ఏమంటున్నారో వినండి—"16 సంవత్సరాలక్రితం (పాక్ దాడులను ఎదుర్కోటానికి) మేము ఎత్తుయిన కొండ కనుమలమీదుగా మనారీనుండి కారి నడకన లడక్ చేరుకున్నాం—అప్పుడు మా వద్ద ప్రాణవాయువులేదు: శీతకాపు దుస్తులు స్వల్పంగా ఉన్నాయి. విమాన సహాయ మనేది దాదాపు లేనేలేదు. అప్పుడు మేము ఆ పనులను తిప్పిగొట్టాం. ఎంత ఎత్తులో ఉంటే ఉండనివ్వండి ఈసారికూడా మేము మళ్ళా ఆ పని చేస్తాం."

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

నాగసమస్యకు నూతన పరిష్కార మార్గం

రాష్ట్రం విడిపోకుండా రాజ్యాంగ బద్ధమైన పద్ధతి: జయప్రకాష్ సూచన

బొంబాయి, ఆగస్టు 25: నాగరాష్ట్రంవిడిపోకుండను భారత రాజ్యాంగానికి అనుగుణంగాను నాగుల సమస్యను పరిష్కరించటానికి అవకాశం ఉన్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యిక్కడ వ్యక్తంచేశారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి బొంబాయి శాఖ నిన్న ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక బహిరంగసభలో 'కాశ్మీర్, నాగరాష్ట్రా'లను గురించి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

శ్రీ హెచ్ పి.మోడీ అధ్యక్ష వహించిన ఈ సమావేశానికి షేక్ అబ్దుల్లాగూడ హాజరైనారు.

కాశ్మీర్‌పై తాను తరచుగా చేస్తూ ఉన్న ప్రకటనలే ఇప్పుడుకూడా పునరుదాటించారు.

భారతదేశంలో కాశ్మీర్ చేరిక భాయమనీ, తిరుగులేనిదనే వాదాన్ని తాను అమోదించనన్నారు. కాశ్మీర్ ప్రజల అభీష్టాన్ని తెలుసుకున్న తరువాతనే అది భాయమవుతుందన్నారు.

శ్రీ నారాయన్ తన సుదీర్ఘ ప్రసంగంలో అధిక భాగాన్ని నాగ సమస్య పుట్టుపూర్వోత్తరాలను వివరించేందుకే వినియోగించారు. బ్రిటిష్‌వారు రాకపూర్వం నుంచి, భారతదేశం స్వతంత్రమైన తరువాత వరకు వివిధ ఘట్టాలను ఆయన ప్రస్తావించారు. నాగరాష్ట్రంలో యుద్ధవిరమణ ఒడంబడికను గురించి రాయబారాలు నడపిన శాంతిబృందం హోదాను గురించి ఈ సందర్భంలో మైకేల్‌స్కాట్ చేసిన సహాయాన్ని గురించికూడా శ్రీ జయప్రకాశ్ చాలా దీర్ఘంగా మాట్లాడారు. మైకేల్‌స్కాట్ భారతదేశంలో చాలా అపార్థానికి గురి అయినాడన్నారు.

గంలో శాసన సభ్యుడు శ్రీ రాజకుమార్‌పర్భాత్ సహా 41 మంది గాయపడ్డారు.

కమ్యూనిస్టు సత్యాగ్రహులను తీసుకొని జేనీపటి నుంచి మధుబనికి వస్తున్న ఒక ట్రక్కు ప్రమాదానికి గురి అయిన ఫలితంగా ఒక సత్యాగ్రహి మరణించాడు.

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, ఆగస్టు 25: 'అధిక ధరలు ఆపండి' పట్ల నిరసనగా మధ్య ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన ఈ ఆందోళనం సందర్భంలో నిన్న గ్వాలియర్ బర్‌హాన్‌పూర్‌ల వద్ద 14 మంది అరెస్టు చేయ బడ్డట్లు ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలియ వచ్చింది.

వీరిలో పార్టీ రాష్ట్ర మండలి సభ్యులు శ్రీ రామ్‌చంద్ర సర్వారే, వి.గోవిందదాస్ గుప్తా ఉన్నారు.

రాజస్థాన్‌లో 174 అరెస్టులు

జైపూర్, ఆగస్టు 25: అధిక ధరల పట్ల నిరసన సూచకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన అయిదు రోజుల ఆందోళనలో నిన్న మొదటి రోజున రాజస్థాన్‌లో 174 మంది కమ్యూనిస్టులు అరెస్టయినారు.

ఈ సందర్భంలో అరెస్టు చేయబడిన శాసన సభ్యుడు స్వామి కుమారానంద, తరువాత విడుదల చేయబడ్డారు.

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో, ఆగస్టు 24: ప్రభుత్వ ఆహార విధానం పట్ల నిరసన తెలుపుతూ కౌన్సిల్ భవనం గేట్ల వద్ద పికెటింగ్ జరిపిన దాదాపు 60 మంది కమ్యూనిస్టు వారలంట్లిను ఈ మధ్యాహ్నం అరెస్టు చేశారు.

ప్రము

లోపభూయిష్ఠమైన కౌలు దారీచట్టాలవల్ల చిక్కులు

భారత్‌లో సాంద్రవ్యవసాయం జరుగుతున్న జిల్లాలలో పరిస్థితులపై అమెరికన్ నిపుణుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 24:

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్రాలలో ప్రస్తుతం అమలులో ఉన్న భూస్వామ్య సంస్కరణల చట్టాలు కేవలం శాస్త్రాత్మకమైనవిగా ఉన్నాయనీ, సమగ్రమైన శాసనాలు తయారు కావలసివున్నదనీ, మనదేశంలో సాంద్రవ్యవసాయ పథకం (ప్యాకేజ్ పథకం) అమలు అవుతున్న జిల్లాలలో ఇటీవల పర్యటించి వచ్చిన అమెరికన్ నిపుణులబృందం పేర్కొన్నది.

"సాంద్ర వ్యవసాయ పథకం అమలుచేయదగుజిల్లాను ఎన్నుకొనటంలో కౌలుదారీ పరిస్థితులను కూడా పరిగణించవలసిన ప్రమాణాలలో ఒకటిగా స్వీకరిస్తే, పశ్చిమ గోదావరి, తంజావూర్ జిల్లాలు అందుకు ఎంత మాత్రం తగినవికావని చెప్పవచ్చు" అని బృందం వ్యాఖ్యానించింది.

ఆ బృందం సాంద్ర వ్యవసాయ పథకం అమలు అవుతున్న తంజావూర్, పశ్చిమ గోదావరి, లుధియానా (పంజాబ్) షాహాబాద్ (బీహార్), జిల్లాలనుకూడా సందర్శించి వచ్చింది.

ఒక్కొక్క అలీగర్ జిల్లాలో మినహా మిగతా అన్ని జిల్లాలలోనూ కౌలుదారీ పరిస్థితి ఆసంతృప్తికరంగా ఉన్నట్లు బృందం తెల్పింది, చట్టాలు లోపభూయిష్ఠంగా ఉండటం రాష్ట్ర, జిల్లా, బ్లాక్, లేక గ్రామాల స్థాయిలలో ప్రభుత్వోద్యోగుల వ్యతిరేక వైఖరి ఈ పరిస్థితికి కారణమని భావించింది. "ఇలాంటి కౌలుదారీ పరిస్థితులు వ్యవసాయోత్పత్తికి అనుకూలమైనవి కావని వేరే చెప్పవలసరంలేదు"ని బృందం తెలియజేసింది.

బృందం తన నివేదికలో ఇంకా ఈ దిగువ విషయాలను తెలియజేసింది. తంజావూర్, పశ్చిమగోదావరి, షాహాబాద్ జిల్లాల భూమి రికార్డులలో, కౌలుదారులకు సంబంధించిన సమాచార మేమీలేదు. భూస్వాములు కౌలుదారీ చట్టాల లొట్టాన్ని దెబ్బతీసేందుకు కౌలుదారులను ఇంకామారుస్తూనే ఉన్నారు. ఈ విధంగా, పెక్కుమంది వ్యవసాయదారులకు కౌలుకు పుచ్చుకున్న భూములపై ఎలాంటి హక్కులేక పోతోంది. వారు కౌలుక్రింద హెచ్చు మొత్తాలు చెలిస్తూ' అనిశ్చయస్థితిని ఎదుర్కోవలసివస్తోంది. జీవనానికి తగినంత మిగలనందువల్ల వారు వ్యవసాయానికి పెట్టుబడిపెట్టకుండా ఉన్నారు.

"శేషం" కౌలుదారుడైన రైతుకు ఉత్పత్తి పథకాలు తయారుచేసి పెట్టడానికి గ్రామసేవకులు అంతగా ఇష్టపడక పోవటంతో పరిస్థితి మరీ తీవ్రరూపం ధరించింది.

దీనికితోడు భూస్వామినుంచి వ్రాయించుకున్న కౌలుపత్రం సమర్పిస్తేతప్ప కౌలుదారులకు సహకార సంస్థలు స్వల్పకాలిక ఋణాలు ఇవ్వటంలేదు. ఒకవేళ కౌలుదార్లు ఆ ఋణం సంపాదించగలిగినా, అది చాలా తక్కువగా ఉంటోంది. "అందువల్ల కౌలుదారులైన వ్యవసాయదారులలో అత్యధిక సంఖ్యాకులు బొత్తిగా పెట్టుబడిపెట్టలేని వారనీ, ప్రతి కుటుంబ కమతానికీ వర్తింపచేయదలచిన సాంద్ర వ్యవసాయ పథకం తప్పనిసరిగా దెబ్బ తింటుందనీ నిరూపించడానికి పుష్కలంగా ఆధారాలు ఉన్నాయి" అని బృందం పేర్కొన్నది.

తంజావూర్, పశ్చిమ గోదావరిజిల్లాలలో పరిస్థితి మరింత తీవ్రతరమైనదిగా ఉంది. ఈ జిల్లాలలో నూటికి 50 మంది రైతులు కౌలు భూములలోనే సేద్యం చేస్తున్నారు. ఇవి చాలావరకూ మూజువాళీకౌలు. కౌలుదారీ పరిస్థితులనుకూడా ఒక ప్రమాణంగా పరిగణిస్తే సాంద్ర వ్యవసాయ పథకం అమలుకు ఇవి ఎంతమాత్రం పనికిరావు.

పశ్చిమ గోదావరిజిల్లాలోని మొత్తం 2 లేవమంది రైతులలో పెయ్యిమంది కౌలుదారులకు, తాము సాగుచేసే భూములపై ఎలాంటి హక్కులేదు. వారు చెల్లించే కౌలు చట్టరీత్యా నిర్ణయించబడినదానికంటే చాలా ఎక్కువగా ఉంటోంది.

ఈ పరిస్థితులలో కౌలుదారుల ప్రతిపదికన రికార్డు తయారుచేయటం అత్యంతావశ్యకమని బృందం సిఫార్సుచేసింది. ఈ రికార్డు తయారు అయ్యాక కౌలుదారుడైన ప్రతి వ్యవసాయదారునకు అతడు సాగుచేసే భూమిని పేర్కొంటూ ధృవపత్రాలు ఇవ్వాలనీ, కమతం పరిమాణం నిర్ణీత ప్రమాణానికంటే తగ్గకుండా గట్టిచర్యలు తీసుకోవాలనీ బృందం సూచించింది.

ప్రణాళికాసంఘం తిరస్కృతి

సాంద్ర వ్యవసాయ పథకం అమలు అవుతున్న జిల్లాలలో కౌలుదారీ పరిస్థితులను, వ్యవసాయోత్పత్తిపై వాటి ప్రభావాన్ని పరిశీలించిన శ్రీ ఉల్ఫ్‌వెబర్‌స్కీ "ఏకసభ్య బృందం" నేనిన నివేదికలను ప్రణాళికా సంఘం తిరస్కరించింది.

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీ మన్నారాయణ నేడు ఒక ప్రకటనలో ఈ సంగతి వెల్లడిస్తూ, ఆయా జిల్లాలలో కౌలుదారీ పరిస్థితులను గూర్చి కొన్ని రాష్ట్ర, ప్రభుత్వాలు జరిపించిన విద్యాసంబంధి శ్రీ లజిజెల్‌స్కీ నివేదికలు "సరాధారమైనవనీ," "నిజానికి కావీ తేలినట్లు పేర్కొన్నారు.

ఈ ఏక సభ్య బృందం 1963 జూన్ నెలలో ప్రణాళికా సంఘానికి సమర్పించిన నివేదికలోని అంశాలను పెక్కు రాష్ట్రాలు గట్టిగా వ్యతిరేకించాయనీ, నివేదికలో పేర్కొనబడిన విషయాలు అతిశయోక్తులుగా ఉన్నాయని అవి భావించాయనికూడా శ్రీ శ్రీమన్నారాయణ తెలియజేశారు.

తిరుపతిలో బ్రహ్మోత్సవం

సెప్టెంబరు 9 నుండి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: తిరుపతి తిరుమల కొండలపై శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవం సెప్టెంబరు 9 వ తేదీ నుండి 18 వ తేదీవరకు జరుగుతుంది. ఈ ఉత్సవానికి వెళ్ళదలచిన యాత్రికులంతా కనీసం ఒక వారం ముందుగా తమతమ స్థానాలలో స్థానిక ప్రజారోగ్య సిబ్బంది వద్దకు వెళ్ళి కలరా ఇంజక్షన్లు తీసుకోవాలని, ఆ ఇంజక్షన్లు తీసుకున్నట్టు సర్టిఫికేట్లు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గడ్డిపరిశోధనా కేంద్రానికిస్థలం

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: గాచిలిలో 250 ఎకరాల భూమిని గడ్డి పరిశోధనకు ఆంధ్ర ప్రభుత్వ ప్రాంతీయ సంస్థాన్ని స్థాపించడానికి, 99 ఏళ్ల కౌలుకు ఇవ్వడానికి రాష్ట్రమంత్రివర్గం నేడు ఇక్కడ సమావేశమైనప్పుడు నిశ్చయించింది.

58 ఏళ్ల ఉద్యోగంనుండి విరమిస్తున్న ఉపాధ్యాయులు (పండితులు, విజ్ఞానశాస్త్రాన్ని బోధించేవారు(60 ఏళ్లవరకూ ప్రత్యేక సందర్భాలలో తిరిగి నియమింపబడవచ్చునని మంత్రివర్గంవారు తీర్మానించారు.

మహాబూబ్‌నగరంజిల్లా దేవరకొండ తాలూకా మల్లారెడ్డి గ్రామం పల్లపు ప్రాంతాలలో ఉన్నందున, వరదలకు గురి అయ్యే ముప్పునుండి తప్పించడానికి 20 ఎకరాల భూమిని, అడవినుంచి తప్పించి గ్రామస్థులకు ఇవ్వడానికి మంత్రివర్గం నిశ్చయించింది.

చెట్టుకు బస్సు ఢీ

నల్గురి మృతి

తంజావూరు, ఆగస్టు 24: ఇక్కడకు సమీపంలో ఒక బస్సు రోడ్డువక్క చెట్టును ఢీకొని వెదురులు గుంపులోపోయిన సందర్భంగా జరిగిన ప్రమాదంలో నల్గురు ప్రయాణీకులు ముగ్గురుస్త్రీలు, ఒక పిల్ల—మరణించారు.

బస్సు డ్రైవరు, కండక్టర్లతో సహా 5 గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు.

బస్సు అమ్మాయిపట్టినుంచి తంజావూరుకు వస్తున్నది.

రాష్ట్ర ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఈ 20 వ తేదీన జూబిలీహాలు (హైదరాబాదు)లో ఖజానాశాఖ అధికారుల సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతున్నప్పటి చిత్రం.

ప్రతిపక్షాలు అశాంతిని రెచ్చగొడితే ప్రభుత్వం సహించదు

ముఖ్యమంత్రి హెచ్చరిక; ఆహారధాన్యాలు పుష్కలంగా సరఫరా కాగలవని హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 24:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం గాంధీ భవనంలో నగరకాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన జరిగిన శాసనసభ, లోక్‌సభ, విధాన పరిషత్తు, రాజ్యపరిషత్తు, నగరపాలక సంఘసభ్యుల, మండల కాంగ్రెసు సంఘ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశానికంతకీ ఆదర్శవంతంగా జంటనగరాలలో ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి రాష్ట్రప్రభుత్వం చక్కని సన్నాహాలు చేసిందని, ప్రతిపక్షాలుచేసే దుష్ప్రచారానికి ప్రజలు భ్రమపడరాదని హెచ్చరించారు.

నగర కాంగ్రెసుసంఘ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. నగరపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. శ్యామ్ రావు హాజరయ్యారు. ఆహారశాఖ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి ఇంతవరకు జంటనగరాలలో ఆహారధాన్యాలను పంచడానికి తీసుకున్న చర్యలనుగురించి వివరిస్తూ, మిగులు జిల్లాలనుంచి మిల్లర్లవద్ద రెండుఋతుల టన్నుల నిల్వ ఉన్నట్లు లెక్కల వల్ల తెలిసిందని, ప్రజలకు పుష్కలంగా ఆహారధాన్యాల సప్లయ్ కాగలవని హామీ యిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యిలా చెప్పారు: "ఈ ఆహారసమస్య విషయంలో నగరకాంగ్రెసు అధ్యక్షుడు చూపిస్తున్న శ్రద్ధకు అభినందిస్తున్నాను. వ్యవసాయమంత్రి మీకు ఇంతవరకు ఆహారధాన్యాలను సక్రమంగా పంచడానికి తీసుకున్న చర్యలను గురించి తెలిపివున్నారు. ఈ విషయంలో కలెక్టరు, ఇతర అధికారులు చాలా శ్రద్ధతో పనిచేస్తున్నారు. ఇక్కడ బరిగినటువంటి చక్కని సన్నాహాలు మరొకచోట జరుగలేదంటే ఆశ్చర్యంలేదు. మిగులు జిల్లాల నుంచి రెండుఋతుల టన్నులు మిల్లర్లవద్ద ఉన్నవని వ్యవసాయమంత్రి చెప్పివున్నారు. ఇదేమీ తక్కువకాదు. బియ్యం, పంచదార మువ్వగువని చౌకధర దుకాణాలద్వారా అందజేయ బడుతున్నాయి. ముఖ్యంగా పేదల విషయమై చాలాశ్రద్ధ తీసుకోబడుతోంది రైతుల వద్ద నిల్వలనుకూడా తీసుకుంటున్నాం.నిల్వలు దండిగా ఉన్నచోట, మాకు అవసరమైనచోట తీసుకుంటాం. భారతదేశంలో అంతా ఆహార కొరత ఉన్నదని మీకు తెలుసు. మనం భారతదేశంలో అంతర్భాగంగా ఉన్నాం. ఈ కొరతను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. ఇట్టి సందర్భంలో ప్రతిపక్షాలు ప్రజలలో ఒక అలజడిని లేవదీయడానికి యత్నిస్తున్నాయి. అశాంతిని రెచ్చగొడితే ప్రభుత్వం సహించదు.

"ఇది ఒక ఆహారానికి సంబంధించిన ప్రశ్నయే గాదు. మనం దేశంలో భద్రతను నెలకొల్పుకోగలమా అన్నది ఒక ప్రశ్న. ఆహారధాన్యాలు సక్రమంగా పంచడానికి ప్రభుత్వం పరిపూర్ణమైన ఏర్పాట్లు చేసింది. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే సర్దుకోవచ్చును. అల్లర్లు ఎవరైనా రెచ్చగొడితే దానికి బాధ్యత తను వారు తప్పించుకోజాలరు. అందువల్ల కాంగ్రెసువాదులు, శాసనసభ్యులు ప్రజలకు ప్రభుత్వం యెడవిశ్వాసం కలిగించాలి. ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లకు జంటనగరాల ప్రజలకు చక్కగా సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాం. వారు ఎట్టి ప్రదర్శనలోను చేరడంలేదు. రాజకీయ పక్షములలో బాధ్యతగల వైఖరిని అవలంభించడం శోభనిచ్చు. మనది మిగులురాష్ట్రం. తనకు మాలిన ధర్మంలేదు. మన అవసరాలు తీరగా ఉన్న మిగులు మిగతా చోట్లకు పంపవలసిఉంటుంది. రెండు ఋతుల టన్నుల నిల్వ మిల్లర్లవద్ద ఉన్నదని ఆహారమంత్రి చెప్పి ఉన్నారు. మిగతాచోట్ల నిల్వలు ఉంటే కూడా వాటిని తెలుసుకుంటాం. అవసరమైనచోట్ల వశం చేసుకుంటాం. 26 వ తేదీన ఏదో చేయాలని కొందరు తలపెట్టారు. బియ్యం, పంచదార అందరికీ సరసమైన ధరలకు అందజేయడానికి యత్నించేస్తున్నప్పుడు ఇట్టి అలజడులవల్ల ప్రయోజనంలేదు. పంచదార విషయంలో కేంద్రం మనని కొంత అసమాన వైఖరితో చూస్తోంది. ఇకముందు అట్టి పరిస్థితి తొలగిపోగలదని ఆశిస్తున్నాను."

వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి యిలా చెప్పారు: "పదిహేను రోజులలో లక్షా ఇరవై వేల మందికి రాజధానిలో కార్డులు పంచిపెట్టాం. ఇంకొక అరవై వేల మందికి ఇంకొక్క కొద్దిరోజులలో పంచిపెడుతున్నాం. ఇంకొక పనిచేసుమందికి కూడా ఏర్పాట్లు చేయవచ్చు. అనగా కుటుంబానికి సగటున అయిదుమంది చొప్పున పదిఋతుల నుండి ఏర్పాటుకు పూనుకోవడమన్న మాట. ప్రజలను మూడు రకాలుగా వారి అవసరాలనుబట్టి విభజించాం. భారతప్రభుత్వం సరఫరాచేసిన బియ్యాన్నిరక్షణకు పోటుకు ప్రజలకు అందిస్తున్నాం. 400 దాకా చౌకధర దుకాణాలను పెంచాం. పంద రూపాయలలోపు కుటుంబంవారికి మనిషికి పది కిలోలు చొప్పున ఏడు కిలోలవరకు ఆహారధాన్యాలు అందజేస్తున్నాం, నెలకు ఒక అర కిలో పంచదార కూడా యిస్తున్నాం. మధ్యతరగతి కుటుంబాలు 50,000 దాకా నమోదు చేయబడ్డారు. కొద్దిరోజులలో ఇంకో 40,000 మంది నమోదు చేయబడతారు. సెప్టెంబరు 15 నాటికి పంచదారకు కార్డులు యివ్వబడతాయి. భాగ్యవంతులకు కూడా సమబియ్యం లభించే ఏర్పాట్లు చేస్తున్నాం. అయితే కేంద్రప్రభుత్వ గిడ్డంగులనుండి నలుగురందల మంది సర్కులు ఆపత్సమయంలో కొంత అన్యాయి లుగవచ్చు: అట్టి ఇబ్బందులు లేకుండా చేయడానికి యత్నిస్తున్నాం. గిడ్డంగులు తగినన్ని చేసందువల్ల రెండు, మూడు స్పెషల్ రైళ్ళు ఆహారధాన్యాలు తెచ్చి కొద్దిరోజులు ఆపు చేయబడినాయి. గోడౌన్లుకూడా కొన్ని తీసుకోవడానికి ఉద్దేశించాం. వచ్చే పంట కాలంవరకు ఆహార న్యాయ సరఫరాకు ఎట్టి ఇబ్బంది ఉండదు.

"ప్రభుత్వం రెండుకోట్ల రూపాయలు ఆహారధాన్యాల ప్రదానికి యిస్తే, రు 50 కేజీ 60 ఏళ్లు రూపాయలవరకు మాత్రమే వినియోగించదలిచాం. ఇందుకు గోడౌన్లు రేకపోవడమే కారణం. అందువల్ల ప్రయివేటు గోడౌన్లుకూడా తీసుకోవడానికి యత్నం చేస్తున్నాం. మిగులు జిల్లాలలో రెండు లక్షల టన్నులవరకు మిల్లర్లు మిగుళ్ళు ఉన్నాయని ప్రకటించారు. ఆహారధాన్యాలు పుష్కలంగా ప్రజలకు లభించగలవు."

శ్రీ ఎర్రం సత్యనారాయణ అభివందనలు తెలియచేశారు.

నాయకుని ఎన్నిక పుదుచ్చేరి కాంగ్రెస్ పక్ష సమావేశం

మద్రాస్, ఆగస్టు 25: పుదుచ్చేరి శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుని ఎన్నిక గూర్చి చర్చించుటకు గాను కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశముగా నున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆగస్టు 28 వ తేదీన పార్లమెంటరీ బోర్డు నాయకుని ఎన్నికకు తేదీని, స్థలాన్ని ప్రకటిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ రేపు బయలుదేరి ఢిల్లీ వెడతారు.

కమ్యూనిస్టుల ఆందోళన

ప్రజలకు 19 వాణిజ్య సంఘాల విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: హైదరాబాద్ సికిందరాబాదు నగరాలలో గల 19 వాణిజ్య సంఘాల వారు ఇవాళ సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ 26 వ తేదీన ప్రతిపక్షాల వారు సంకల్పించిన "హైదరాబాద్ బంద్"లో పాల్గొనవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వర్తక వర్గం యావత్తూ ఈ ప్రతిపక్షాల ఆందోళనతో సహకరించేస్తోందనుకోవడం పొరపాటు. ఈ దురభిప్రాయం పోగొట్టేందుకే మా వర్తక సంఘాలుమూతపడ్డం సమర్థించ దలచలేదని, ఈ ఆందోళనలో విమిత్తం లేదని ఇందుమూలంగా స్పష్టంచేస్తున్నాం" అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై: శ్రీయుతులు కె. సీతయ్య గుప్త (ధాన్యాలు పిత్తనాలసంఘం అధ్యక్షుడు) రాచుకిష్ణరావు రంజిత్‌కర్, పీతేశంగుప్తా, హైదరాబాదు బట్టల వర్తక సంఘం, బనార్సీలాల్ గుప్త, గణేశ్‌లాల్‌ఘాటి ధాన్యం కిరాణా విల్లర వర్తక సంఘం, గుజ్జార్ కిషన్‌రావు సికింద్రాబాద్ టోకు వర్తకసంఘం అధ్యక్షుడు ఎన్. బాలరెడ్డి హైదరాబాద్ కూరగాయల టోకు వర్తక సంఘం, నిహార్‌అలంబండి. శ్రీ సోమరామిరెడ్డి: హైదరాబాదు కూరగాయల టోకు వర్తక సంఘం, సబ్జానుండి, సోమ శ్రీనివాస రెడ్డి: సికింద్రాబాదు కూరగాయల టోకు వర్తక సంఘం నరసింహా రెడ్డి హైదరాబాదు కూరగాయల వర్తక సంఘం, కె. శ్రీరాములు సికిందరాబాదు వెండి, బంగారం వర్తక సంఘం, దిబ్బడి భూమయ్య సికింద్రాబజార్ వెండి, బంగారు వర్తక సంఘం, నాగర్‌శాల్‌గుప్తా: హైదరాబాదువెండిబంగారు వర్తక సంఘం. కన్యాలాల్ సంఘబాజులాల్: హైదరాబాద్ వస్త్రాల విల్లర వ్యాపార సంఘం, పటేల్ మార్కెట్ పి.ఎ. తెలిపారు: ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్యపారిశ్రామిక సమాఖ్య, పి. పాండురంగారావు: హైదరాబాదు, సికిందరాబాదు స్టీల్‌మిల్స్ అసోసియేషన్, తారాచంద్ అగర్వాల్ ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య (కాన్‌ఫెడరేషన్) ఎం. రాజయ్య హైదరాబాదు జనరల్ మర్చంట్స్, అసోసియేషన్. నయ్యద్ రహ్మాన్‌అలీ: హైదరాబాదు హోటల్ యజమానుల సంఘం హైదరాబాదు రిక్షా డ్రైవర్ల సంఘం ఉపాధ్యక్షుడు.

మద్రాసు, ఆగస్టు 24: ఆహారధాన్యాల అక్రమనిల్వలను అరికట్టేందుకై దాడులు జరుపవలసిందిగా పోలీసులకు ఆదేశాలిచ్చామని మద్రాసు ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మద్వాడియార్ నేడు పత్రికా విలేకరులకు చెప్పారు. అవసరమైతే తానుకూడ పోలీసులవెంట వెళ్లుతానని మంత్రి అన్నారు.

విప్లవం అణచడానికి సమితి సహాయం

షోంబే అభ్యర్థన: కాంగోపై ఆఫ్రికారాజ్యాల ఐకమత్య సంస్థలో చర్చకు సన్నాహాలు

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 24: కాంగోలో విప్లవాన్ని అదుపులో పెట్టడానికిగాను తమకు సహాయం చేయవలసిందిగా ప్రధాని శ్రీ షోంబే సమితిని అభ్యర్థించారు. సమితి కార్యదర్శి శ్రీ థాంట్ ఈ అభ్యర్థన సంగతి సభ్యరాజ్యాలన్నింటికి తెలియజేశారు అని సమితిఅధికార ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఇది ఇట్లావుండగా కాంగో పరిస్థితిని చర్చించేందుకుగాను ఆఫ్రికా రాజ్యాలు ఐకమత్య సంస్థ సమావేశం కావాలని అల్జీరియా, మాలి కోరాయి. ఈ సంస్థ సమావేశం త్వరలోనే అడిస్ అబాబాలో జరగవచ్చునని జనరల్ టెల్లి అన్నారు.

కాంగో వ్యవహారం ఏమిటో పరిశీలించేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించాలని లైబీరియా, సీర్రాలియోన్, గినీ, ఐవరీకోస్ట్‌లు ఆఫ్రికా రాజ్యాల ఐకమత్య సంస్థకు విజ్ఞప్తిచేశాయి.

ఈలోగా కాంగోలో షోంబేకు సహాయం చేసేందుకుగాను బెల్జియంనుండి శ్వేతజాతి సైనికులు ఫ్రాన్సునుంచి, బెల్జియంనుంచి, ఇంకా ఇతర పశ్చిమ రాజ్యాలనుంచి కొంతమంది వచ్చారు. కాంగో ప్రభుత్వ ప్రతినిధి ఇటువంటి శ్వేతజాతి సైనికులను తాము రప్పించడంలేదని బురాయిస్తూ ఒక ప్రకటనచేసి అనంతరం వీరు లియోపోల్డ్‌విల్లేలో దిగారు. ఉత్తర కటాంగా వ్యవహారంలో శ్రీషోంబేకు తోడునడిచిన శ్వేతజాతి కైదీలను సైనికులు కొంతకాలంగా లియోపోల్డ్ విల్లేకి చేరుతూ వుండటం అంతా గమనిస్తూ ఉన్నారు.

ఈ రకంగా శ్రీ షోంబే కైదీలను శ్వేతజాతి సైనికులను చేరుస్తూ ఉండటం కొన్ని ఆఫ్రికా రాజ్యాలకు ముఖ్యంగా ఏ ఏ రాజ్యాలకు తనకు సహాయంచేయవలసిందిగా శ్రీ షోంబేను ఇతఃపూర్వం కోరివున్నారో, ఆ రాజ్యాలకు చాలా కష్టాన్ని కల్గిస్తున్నది.

ఇది ఇలావుండగా నిర్లనకారులు ఒక హెచ్చరికను జారీచేశారు. తమ చేతుల్లో వున్న లిల్స్‌విల్లేవీధి పట్టణాన్ని తిరిగి వశపరచుకోడానికి కాంగో ప్రభుత్వ సైన్యాలు ప్రయత్నంచేస్తే తమ ఆదీనంలో వున్న "శ్వేతజాతి కైదీలను" ఖరాచేస్తామని రేడియో ద్వారా తెలియజేశారు. ఈ హెచ్చరిక నిర్లనసేనానులలో బుర్కినా జనరల్ ఓలెంగా రేడియోద్వారా ప్రకటించారు. [డా. జనరల్ ఒలెంగా 'బుర్కా' యుద్ధంలో మరణించినట్లు గత శనివారంనాడు కాంగో ప్రభుత్వం ప్రకటించింది.]

ఆహార పరిస్థితి పై కార్పొరేషన్ చర్చ

గందరగోళంలో సమావేశం వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 24: ఆహార పరిస్థితిని చర్చించడానికి ఏర్పాటు అయిన హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశములో నేడు గందరగోళము జరిగింది. సమావేశాన్ని మేయర్ వాయిదా వేసినతరువాత ప్రతిపక్ష సభ్యులు కూర్చొని ఒక తీర్మానమును ఆమోదించారు.

ప్రతిపక్ష సభ్యులు 24 గురి కోరికపై ఏర్పాటు అయిన ఈ ప్రత్యేక సమావేశం ముందు ఎస్. ఎస్. సి. సభ్యుడు శ్రీ డి. గోస్వామి ప్రతిపాదించిన తీర్మాన మొకటి, కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీరాం రావు దోకే ప్రతిపాదించిన సవరణతీర్మానములు వున్నాయి.

సుదీర్ఘంగా, ఆవేశంతో చర్చ ముగిసిన తరువాత మేయర్ శ్రీ శ్యామారావు సవరణ తీర్మానమును ఓటుకు పెట్టి ఏకగ్రీవముగా ఆమోదింపబడినట్లు ప్రకటించి సమావేశాన్ని వాయిదా వేశారు.

ప్రతిపక్షాభ్యులు లేచి ఓటు విభజనను కోరారు. తరువాత వారు సమావేశాన్ని కొనసాగించి శ్రీ గోస్వామి తీర్మానమును ఆమోదించారు.

అంతకు పూర్వము ఉదయం కమ్యూనిస్టు (అధికారపక్షం) ప్రారంభించిన జగ్యాగమములో పాల్గొన్న శ్రీ నజీరుద్దీన్ ప్రతిపక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు.

మంత్రుల కార్యక్రమాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఆగస్టు 25 వ తేదీన కారులో విజయవాడకు బయల్దేరారు. దర్నాదు ఆయన నెల్లూరు, తిరుపతి కొండలను సందర్శిస్తారు. ఆగస్టు 27 వ తేదీన ఆయన కడప, కర్నూలు సందర్శిస్తారు మర్నాడు విజయవాడకు చేరుకుంటారు. ఆగస్టు 29 వ తేదీన ఆయన రాజమండ్రిలో లగ్నవూర్లా కార్బన్ పరిశ్రమలకు శ్రీరంభోత్సవం జరుపుతారు. తర్వాత ఆయన పర్యటనం, తోటగూడెం వెళ్తారు. ఆగస్టు 31 వ తేదీ ఆయన అన్నవరం వెళ్తారు. సెప్టెంబరు 1 వ తేదీన రాజధానిని చేరుకుంటారు.

బొంబాయి ఫిలిం తారల భవంతుల సోదా

రూ. 30 లక్షల కరెన్సీ, బంగారం స్వాధీనం

బొంబాయి, ఆగస్టు 25:

హీరోలాసిన్హా, వైజయంతిమాల, రాజకపూర్, శంకర్ మొదలైన ఫిలిం ప్రముఖుల ప్రాసాదాలను భారతి రిజర్వు బ్యాంకికి చెందిన కార్యాచరణ విభాగంవారు (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్) నిన్న సోదాచేసి 30 లక్షల రూపాయలకు మించిన జేబువిడేశ్ ద్రవ్యం, కొంత బంగారం, కొన్ని డాక్యుమెంట్లు పట్టుకొన్నారు,

ఆ విభాగం డిప్యూటీ డైరక్టర్ శ్రీ ఎస్. జి. సహస్రబుద్ధే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఏ. డి. దవే ప్రత్యేకాధ్వర్యాన సోదాలు పెద్దపెట్టున జరిగినవి.

నగరంలోని వేర్వేరు బ్యాంకులలో ఆ ఫిలిం ప్రముఖులకు కల డజన్ లాకర్‌లకు సీళ్ళు వేసినట్లు అధికారులు తెలియజేశారు.

పైన పేర్కొనబడిన నలుగురి భవంతులే కాక ప్రేమ్‌నాథ్, రజేంద్రనాథ్, నురోరా సంగీత దర్శకుడు రవి నివాస భవనాలు కూడా సోదా చేసినట్లు అధికారులు తెలిపారు.

(పి. టి. ఐ.)

మీరు డ్రిల్లు లాంగ్‌క్లాత్ కొనేటప్పుడు... చిహ్నంకోసం చూడండి.

ట్వీన్ టస్కర్

ఈ చిహ్నం మీరు విశ్వసించదగిన నాణ్యతకు ఇది గుర్తు



హార్వే ట్వీన్ టస్కర్

డ్రిల్లు, లాంగ్‌క్లాత్

మధుర మిల్స్ ఉత్పత్తి

నాణ్యమైన నూలుకు మారుపేరు.

మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్. మధురై.

సేలింగ్ ఏజెంట్లు: ఎ & యఫ్ హార్వే లిమిటెడ్.

మధురకు చేరిన హార్వేస్

83-MMC-14 A TEL

హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీకి 3 కోట్లు నికరలాభం

10 శాతం డివిడెండు: చతుర్థ పంచవర్ష ప్రణాళికలో మరొక ఫ్యాక్టరీల స్థాపన

(స్వకీయ విలేకరి)

బెంగుళూరు, ఆగస్టు 24: ప్రభుత్వ యూజమాన్యములోని హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీకి గత మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రు. 3 కోట్లకుపైగా నికరలాభము వచ్చింది. 10 శాతం డివిడెండు ప్రకటించబడినది.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎం. పాటిల్ వార్షిక నివేదికను విడుదలచేస్తూ, చతుర్థ ప్రణాళికా కాలంలో మరొక హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీలు నెలకొల్పబడుతవనీ, ఆంధ్రప్రదేశ్, కేరళ పంజాబ్‌లలోని ఫ్యాక్టరీలకు అదనంగా ఒక్కొక్క విభాగాన్ని నెలకొల్పడం జరుగుతుందనీ చెప్పారు.

శ్రీ పాటిల్ తెల్పినదాన్నిబట్టి ఇంకా క్రింది వివరాలు తెలుస్తున్నవి. మార్చితో ఆఖరయిన సంవత్సరానికి వచ్చిన నికరలాభము వాటా ధనముపై 37.5 ప్రతిఫలము. అంతకుముందు సంవత్సరము వచ్చిన లాభము రు. 2.15 కోట్లు. కంపెనీ వాటా ధనముపై 33.1 మాత్రమే.

ప్రస్తుతము బెంగుళూరులోని రెండు ఫ్యాక్టరీలేగాక పింజోర్ (పంజాబ్)లోని ఫ్యాక్టరీలోను ఉత్పత్తి జరుగుతున్నది. కేరళలోని కలామస్సరీలో 4 వ ఫ్యాక్టరీ నెలకొల్పబడుతున్నది. ఇందులో ఈ ఏడాది ఆఖరుకు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఫ్యాక్టరీ నిర్మాణము ఇటీలె ప్రారంభించబడినది.

4 వ పంచవర్ష ప్రణాళికలోనికి సోలీనా 100 కోట్ల రూపాయలకు మించిన విలువ మేరకు హిందూస్తాన్ యంత్ర పరికరాలకు గిరాకీ ఉంటుందని భావించబడినది. చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో మరో 5 ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు రు. 20 కోట్లు కావాలి. పన్ను పరిమితి, కార్మిక కోర్కెలు ఇప్పటిలాగే ఉంటే ఈ మొత్తమును హెచ్. ఎం. టి. యే సమార్చుకుంటుంది.

మార్చితో ఆఖరయిన ఏడాదిలో హెచ్. ఎం. టి. చేతి గడియారాల ఫ్యాక్టరీ 1,21,600 గడియారాలను ఉత్పత్తి చేసింది. ఈ గడియారాలకు ఉపయోగించే విడి భాగాలు 60% ప్రస్తుతము దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. రెండేండ్లలో దేశంలోనే 85% విడిభాగాలు ఉత్పత్తి చేయబడుతవి.

గేర్ హాబింగ్ యంత్రాలు ఉత్పత్తి చేసేందుకు హెచ్. ఎం. టి. కంపెనీ, పశ్చిమ జర్మనీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటున్నది.

శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల జీతాలు ప్రతినిధివర్గానికి ముఖ్యమంత్రి వాగ్దానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: ప్రతి పదిక శిక్షణ పాఠశాలలలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వెయ్యిమంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవటం మూలంగా పస్తులుండవలసిన పరిస్థితినుంచి వారికుటుంబాలను రక్షించవలసిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తాలూకు ప్రతినిధివర్గం ఒకటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని కలుసుకుని విజ్ఞప్తిచేసింది.

ప్రతినిధి వర్గానికి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ముత్తరెడ్డి నాయకత్వం వహించారు.

ఈ విషయాన్ని మానవీయ దృక్పథంతో పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్లు సంఘ కార్యదర్శి శ్రీ ఆనందరావు తోట ఒక పత్రికా ప్రకటనలో తెల్పారు.

గ్రామ సీమలలో బియ్యం కొనుక్కోవటం ఉపాధ్యాయులకు ఒక సమస్యగా పరిణమించినందున బ్లాక్‌కేంద్రాలలో చౌకదుకాణాలు ఏర్పాటు చేయించవలసిందని ఈ ప్రతినిధివర్గం రాష్ట్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డిని అర్థించింది. ఈ విషయమై వివిధ జిల్లాల కలెక్టర్లతో చర్చించగలమని మంత్రి వాగ్దానంచేశారు.

ఉపాధ్యాయుల దుస్థితిపట్ల ప్రభుత్వ ఉదాసీనతకు నిరసనగా సెప్టెంబరు 4 వ తేదీని ఉపాధ్యాయుల రక్షణదినంగా పాటించాలని రాష్ట్ర ఉపాధ్యాయసంఘం, తెలంగాణ ఎయిడెడ్, ప్రైవేటుపాఠశాలల ఉపాధ్యాయుల సమితి నిశ్చయించుకున్నాయి.

ఆ రోజున ఉపాధ్యాయులందరూ నిరాహార దీక్షనహించి, మామూలు ప్రకారం తమ విధులను నిర్వహిస్తారు. ఉపాధ్యాయ సంఘాల సర్వప్రతినిధి సమావేశాలు ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల దుస్థితిపట్ల ఆందోళన వ్యక్తం చేస్తాయి.

గుంటూరు కోటేశ్వరరావు మృతి

మార్టూరు, ఆగస్టు 21. హరిజనప్రముఖుడు శ్రీ గుంటూరు కోటేశ్వరరావుగారు 17-వ తేదీన మృతిచెందారని హిందూ దేవాదాయ ధర్మాదాయ ప్రాంతీయ సంఘం మాజీ సభ్యుడు శ్రీ గుంటూరు గోవిందరావుగారు వ్రాస్తున్నారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1
Acting Editor P.SriRamulu.
Phone:Madras:22244&21747; Hyderabad: 42703.

ధరల వ్యతిరేక సత్యాగ్రహం

మద్రాస్‌లో 632 మంది అరెస్టు

మద్రాస్, ఆగస్టు 24: ధరల వ్యతిరేక సత్యాగ్రహ ముసంధర్భముగ మద్రాస్ రాష్ట్రంలో 632 మంది కమ్యూనిస్టులను అరెస్ట్‌చేసినట్లు ఇక్కడికి అందిన టెలిగ్రాములద్వారా తెలుస్తోంది.

రామనాదుజిల్లాలో అత్యధికంగా 201 అరెస్ట్‌లు జరిగాయి.

శాసనసభ్యుడు శ్రీ యం. కల్యాణసుందరం తమిళనాడు కమ్యూనిస్ట్‌పార్టీ కార్యవర్గం సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్, కార్మిక నాయకుడు శ్రీ ఎ. ఎస్. కె. అయ్యంగార్ వున్నారు.

మద్రాస్‌నగరంలో శ్రీ ఎ.ఎస్.కె. అయ్యంగార్ నాయకత్వమున జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని పికెట్‌చేయడానికి బయలుదేరుతూ వుండగా అరెస్ట్‌చేశారు. వీరిని 15 రోజులు నిర్బంధములో వుంచాలని పోలీసు కమిషనర్ ఉత్తర్వుచేశారు.

జిల్లాలవారీగా అరెస్ట్‌ల వివరాలు: మద్రాస్ నగరం—11, సేలం—71, తిరువిట్టబణం—62, కోయంబత్తూరు—78, మధురజిల్లా—102, రామ్‌నాడ్‌జిల్లా—209, నీలగిరి—10, తంజావూరు—89.

బెంగుళూరులో 25 మంది అరెస్టు

బెంగుళూరు, ఆగస్ట్ 25: ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా నిన్న ఇక్కడ జిల్లా కార్యాలయాలముందు ప్రదర్శనలు జరిపిన 25 మందిని పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు. ఈ ప్రదర్శనలను భారత కమ్యూనిస్టుపార్టీ అతివాద, మితవాదపక్షాలవారు జరిపారు.

కర్నూలులో సభలు ఊరేగింపుల నిషేధం

కర్నూలు, పట్టణంలో యీనెల 28 వ తేదీవరకు సభలు, ఊరేగింపులు, ప్రదర్శనలను నిషేధిస్తూ జిల్లా పోలీసు సూపరింటెండెంటు నిన్న ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ఆధిక ధరలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపడానికి వివిధ రాజకీయ పక్షాలు సంకల్పించినందున పైవిధంగా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

కర్నూలు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యుడు, జిల్లా రైతు సంఘం నాయకుడు శ్రీ వై. స్వామిరెడ్డి కలెక్టరు కార్యాలయం ముందు మూన్నాళ్ల నిరాహారదీక్షను నిన్న ఉదయం ప్రారంభిలచారు.

ఉత్తరాదిలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా, పరిగణించబడుతున్న 'రక్షాబంధన్' సందర్భంలో మొన్న ఆదివారంనాడు బాల్కన్ జి. బారీ అతి ఒక పిల్లల సంస్థకు చెందిన ఒక బాలిక, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హస్తానికి 'రాఖీ'ని కడుతున్న దృశ్యం.

రాబడిపన్ను ఉద్యోగికి 3 ఏళ్లు జైలు: రు. 125 వేలు జరిమానా

బొంబాయి ప్రత్యేక జడ్జి తీర్పు

బొంబాయి, ఆగస్టు 24: అవినీతి నిరోధక చట్టంక్రింద నేరస్థుడుగా ఋజువు అయిన ఆదాయపుపన్ను శాఖ మాజీ ఉద్యోగి చంద్రకాంత్ రావ్‌జీ బన్సీకి బొంబాయి ప్రత్యేక జడ్జి శ్రీ ఎ. టి. జంబ్రా మూడు సంవత్సరాల కఠినశిక్ష, రు 1 లక్ష 25 వేలు జరిమానా విధించారు.

ముద్దాయి 1947 ఏప్రిల్ నుంచి 1958 జనవరివరకూ ఆదాయపుపన్నుశాఖ ఉద్యోగిగా పనిచేసి, రు 2 లక్షలకుపైగా ఆస్తి సంపాదించాడు. పోలీసులు రత్నగిరి (మహారాష్ట్ర)లోని ఆయన ఇంటిని సోదాచేయగా, 159 తులాల బరువుగల బంగారపుకడ్డీలు, రు 57,630 లోళ్కం కనిపించాయి. ఆయన సూరత్ (గుజరాత్)లో అద్దెకు తీసుకున్న సేఫ్ డిపాజిట్‌లాకర్‌లో 101 తులాల బంగారపుకడ్డీలు, రు 83,735 లోళ్కం పట్టుబడ్డాయి.

నేరస్థుడు నెలకు రు 270 ల జీతంతో ఉద్యోగంలో ప్రవేశించాడనీ, ఉద్యోగంనుంచి తొలగించబడినప్పుడు అతడి వెలజీతం రు 325 లనీ అరోపించటం జరిగింది. ఉద్యోగం చేసినకాలంలో అతడు నష్టంగా పొదుపుచేసివుంటే, ఆ మొత్తం రు 7500 లకు మించఉండే వీలులేదనీ, లంచం పుచ్చుకునే అలవాటుమూలంగా అతడు అయినకాడికి ధనం కూడబెట్టగలిగాడనీ నేరారోపకులు వాదించారు.

దీనినిబట్టి నేరస్థుడు నేరనిరోధక చట్టంలోని సెక్షన్ 5 (3) క్రింద అక్రమంగా సంపాదించాడని భావించేహక్కు కోర్టుకు కలదని ప్రత్యేకజడ్జి అభిప్రాయపడ్డారు.

అవినీతి ఒక సాంఘికజాడ్యమనీ, దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలనీ జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు. అయితే ఇందుకు ప్రభుత్వోద్యోగుల, వారి కుటుంబాల ఆస్తిపాస్తులను ఎప్పటికప్పుడు గట్టిగా తనిఖీచేసే యంత్రాంగం అవసరమనీ, అలాంటి యంత్రాంగం లేకపోతే అవినీతి నిరోధక ఉద్యమం విజయవంతం కాజాలదనీ అన్నారు.

పన్ను మదింపు విషయంలో విచక్షణాధికారాలను శాఖలోని ఉన్నతాధికారులకు మాత్రమే పరిమితం చేసేనిమితం ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించాలనికూడా జడ్జి సిఫార్సుచేశారు.

ముద్దాయి తనపై చేయబడిన నేరారోపణను ఒప్పుకోలేదు. తాను అవిభక్త హిందూ కుటుంబానికి చెందినవాడనీ, సంపదయావత్తు ఆ కుటుంబానిదనీ అతడు వాదించాడు. ఈ వాదాన్ని కోర్టు తిరస్కరించింది.

జరిమానా మొత్తం నిర్ణయించటంలో, ముద్దాయికి లెక్కలోకి రాకుండా కల ఆస్తులను జడ్జి దృష్టిలో ఉంచుకున్నారు. జరిమానా రు 1 లక్ష 25 వేలు చెల్లించని పక్షంలో ముద్దాయి మరొక సంవత్సరం జైలు శిక్ష అనుభవించాలనికూడా జడ్జి తమ తీర్పులో తెల్పారు.

మద్రాసురాష్ట్ర క్షౌర కళాకారుల కోర్కెలు

వెల్లూరు ఆగస్టు 24: మద్రాసురాష్ట్ర క్షౌర కళాకారులలో 1965 జనవరిలో కోర్కెలదినం పాటించాడానికి నిశ్చయించుకున్నారు. తమిళనాడు క్షౌరకళాకారుల సంఘం శ్రీ సి. కుప్పస్వామి మద్రాసులో ఈసంఘం కార్యవర్గ సమావేశంలోపాల్గొని నేడు ఇచ్చటికి తిరిగివచ్చారు.

ఈ కోర్కెలదినం ఏ తేదీన జరిగేది తర్వాత ప్రకటింపబడగలదని చెప్పారు.

క్షౌరకళాకారుల కోర్కెలు ఏమిటో ఒక జాబితా తయారుచేయడానికి 7గురు సభ్యులతో ఒక సంఘం ఏర్పాటుచేయబడింది.

కోర్కెలదినం రోజున ముఖ్యమంత్రి ఈ సంఘం ఒక మెమొరాండంను సమర్పిస్తుంది.

రక్షాబంధనం: ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: 'రక్షాబంధన' మహోత్సవము చాలా అర్థవంతమైనదని, ఆరోజున మన సోదరులకు సోదరీమణులకు సేవచేస్తామని ప్రతిజ్ఞతీసుకోవడం జరుగుతుందని. స్త్రీజనానికి సేవజేయడమే మన ప్రధాన కర్తవ్యం అని ప్రధానమంత్రి ఈ ఉత్సవసందర్భంగా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

ఈ సందేశంలో శ్రీ శాస్త్రి ఇంకా ఇట్లా అన్నారు: "దేశప్రజల జీవన ప్రమాణాలను హెచ్చించవలసివుంది. వర్తకూనంలో తగు అభివృద్ధిని సాధించగల్గితే, భవిష్యత్తుగూడ ఉజ్వలంగా ఉంటుంది. ఇందుకోసం మనం అంతా శక్తివంచనలేకుండా కృషిచేయవలసి వుంది."

నేడు కొంతమంది స్త్రీలు ప్రధానమంత్రికి రక్షాబంధనం కట్టారు. ఇట్లా తమకు సోదరుడైన ప్రధానిని "మమ కుటుంబాల కనీస అవసరాలను తీర్చవలసిందిగా" అభ్యర్థించారు.

కాలేజిలో ఎం. ఆర్. ఎ. నాటక ప్రదర్శనం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23: స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి ఆధ్వానం పై కళాశాల ఆరు బయలు నాటక ప్రదర్శనశాలలో నిన్న మోరల్ రి—ఆర్మమెంట్ వారి నాటకం 'ది బ్రైటెస్ట్ సన్‌రైజ్' ప్రదర్శింపబడింది.

ఈ నాటకాన్ని సికింద్రాబాదు, హైదరాబాదు లోని కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న 75 మంది విద్యార్థులు ప్రదర్శించారు. 400 మంది విద్యార్థులు, ప్రొఫెసర్లు ఈ నాటకాన్ని అత్యంతాసక్తితో తిలకించారు. తర్వాత శ్రీ ఆర్. వైద్యేశ్వరన్ మాట్లాడారు.

గుడివాడ సమితి ఉపసంఘాలకు ఎన్నిక

గుడివాడ, ఆగస్టు 25: గుడివాడ పంచాయతీ సమితి తాలూకు ఉపసంఘాలకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ వై. వేంకటేశ్వరరావు అధ్యక్షతన సమితి సమావేశము నిన్న మోటూరులో జరిగినది. గుడివాడ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. రాజబాబయ్య, మండవల్లి సమితి అధ్యక్షుడు శ్రీ సి. కోటీశ్వరరావుగార్లు కల్పించుకొన్న ఫలితంగా ఉపసంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. (స్వ. వి.)

సమైక్యతాభివృద్ధికి ఉత్తమ సాధనం-హిందీ

ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ అభిభాషణ

బెంగుళూరు, ఆగస్టు 24: విభిన్న భాషలు మాట్లాడే ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందించేందుకు హిందీ భాష ఉత్తమ సాధనం కాగలదని భారత ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ అన్నారు.

ఇక్కడ మైసూరు రియాసత్ హిందీ ప్రచారసభ ప్రథమ స్నాతకోత్సవ సందర్భంగా ఉపన్యసిస్తూ, ఆయన యింకా ఇలా అన్నారు:

"హిందీ భాషాప్రచారము అత్యంత ప్రాముఖ్యతకల జాతీయ కృషి. హిందీ ప్రచారము కష్టమైన పని కావచ్చు. భారత్ విభిన్న సంస్కృతులకు, ఆచారాలకు భాషలకు నిలయము. దేశ మెదుర్కొంటున్న వివిధ సమస్యలను ఒక్క సమైక్య కృషి ద్వారానే సాధించడం వీలవుతుంది. మన జాతీయ శక్తులను సమైక్య పరచేందుకు ఏకత్వభావము, సుస్థిరత అత్యంత ముఖ్యములు. వీటిని పెంపొందించేది జాతీయభాష ఒక్కటే.

విభిన్న భాషలు మాట్లాడే ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందించేందుకు హిందీ ఉత్తమ సాధనం కాగలదు. హిందీ ఇతర భాషలను వాశనం చేయదు.

మైసూరు రాష్ట్ర హిందీప్రచారసభ హిందీ ప్రచారానికై పార్వదాయకమైన కృషి చేస్తున్నది. హిందీ నిజమైన జాతీయ భాష అయేందుకు ఇంకెంతో కాలము పట్టనదనడంలో నాకేమీ సందేహములేదు.

హిందీ ఐకమత్యాన్ని పెంపొందించే భాషే గాని, విచ్ఛిత్తిని తెచ్చే భాషకాదు. ప్రాంతీయ భాషలకు దేనికీ విరోధిభాషకాదు. విదేశీ భాష అయిన ఆంగ్లమును తొలగించడమే హిందీని జాతీయ భాషగా చేయడం లోని ఉద్దేశ్యము. అయితే అభిమాన అవగాహనలతో పోర్వుగా హిందీ ప్రచారానికి శ్రద్ధగా కృషిచేయాలి. హిందీ అనుసంధాన భాషగా, దేశంలోని వివిధ భాషలను సుందరమైన పూలపోరంవలె చేసేందుకు నిజాయితతోచేసే జాతీయ కృషిగా హిందీ ప్రచారాన్ని చూడాలి.

హిందీ మాతృభాషకాని ప్రజలందరి మద్దతు లభిస్తేనే హిందీభాష వర్ధిల్లగలదు. ప్రచారకులు హిందీని సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేట్లు చేయాలి. ఉత్తర హిందూస్తాన్‌లో హిందీ—ఉరుదు వివాదమున్నది. ఉరుదు విదేశీ భాషేమీకాదు. ఉరుదు మధ్యమధ్యీయుల భాష అని చెప్పడము కూడా సరికాదు. ఉరుదు భారతీయ భాషే. హిందీ, ఉరుదు—ఈ రెండు భాషలు స్వతంత్రములుకావు. పరస్పర పోహదము లైన భాషలు."

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ దక్షిణాది భారతీయ భాషలలో ఒక దానిని ఉత్తర హిందూస్తాన్ ప్రజలు కూడా నేర్చుకోవాలని కోరారు. హిందీ ప్రచారానికి నిధులను యిప్పటికంటే రెట్టింపు చేయాలని కోరారు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్. సి. దాస్ కూడ మాట్లాడారు.

90 మందికి సర్టిఫికేట్లను ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ ప్రదానం చేశారు.

దక్షిణాది రాష్ట్రాలలో వడ్డ ధరలు

మద్రాసు, ఆగస్టు 24: దక్షిణాది 4 రాష్ట్రాలలో వడ్డధరలు త్వరలో ఒకే తూరి ప్రకటించ బడుతవని మద్రాసు ప్రభుత్వాధికారి ఒకరు నే డిక్కడ చెప్పారు. మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వాలతో సంప్రతించి వడ్డకు ధర నిర్ణయించే విషయమై మద్రాసు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని ఆ అధికారి చెప్పారు.

అమెరికా అధ్యక్ష పదవి

నమూనా 'పోలు'లో జాన్సన్ అధిక్యం

అట్లాంటిక్‌సిటీ, ఆగస్ట్ 24: అధ్యక్షుడు శ్రీ జాన్సన్, సెనెటర్ బారీ గోల్డ్‌వాటర్‌లో ఎవరు దేశాధ్యక్షులుగా ఎన్నికకావాలి అన్నప్రశ్నతో జరిగిన నమూనా ఓటింగులో 67 శాతంమంది శ్రీ జాన్సన్‌కు, 28 శాతం శ్రీ గోల్డ్‌వాటర్‌కు ఓటుచేశారు.

ఈ "పోలు" 2 వారాలక్రితం గ్రహించబడింది. 2114 మంది "ఓటర్లు"యిన వాళ్ళు ఇందులో పాల్గొన్నారు.

ఈ "పోలు" ఫలితాన్ని నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ గదరాత్రి ప్రసారంచేసింది.

ఎన్నికలకు ఇంతకుముందు జరిగిన "నమూనా పోలింగు"లో ఇంటలేడా కప్పించడం విశేషంగా ఈ కంపెనీ ప్రసారం పేర్కొన్నది.

ధాన్యం, బియ్యం నిల్వల ప్రకటన

నెలాఖరు వరకు గడువు పొడిగింపు

మద్రాస్, ఆగస్టు 24: బియ్యం, ధాన్యం నిల్వలను వెల్లడి చవలసిన వ్యవధిని మద్రాస్ ప్రభుత్వము ఈ నెలాఖరువరకు పొడిగించింది. 25 క్వింటాల్బియ్యం, 40 క్వింటాల్ల ధాన్యం నిల్వలను 7 రోజులలోగా ప్రకటించవలసిందిగా కోరుతూ ప్రభుత్వము ఆగస్టు 16 న వుత్తర్వు జారీచేసింది.

ప్రమాదకరమైన రాష్ట్రప్రభుత్వము వివిధ రకాల ధాన్యాలకు గరిష్ఠ ధరల విషయమై ఇంద్ర లహోర వ్యవసాయశాఖ మంత్రి పుత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులను సమావేశపరచి ధాన్యం ధరలను నిర్ణయించగలరని తెలుస్తోంది. వారంరోజుల్లో ధాన్యమునకు గరిష్ఠ ధరలు నిర్ణయం గావచ్చని మద్రాస్ ప్రభుత్వమువారు అభిప్రాయపడుతున్నారు.

బియ్యంవర్తకులపై చర్య

మద్రాస్, ఆగస్టు 23: కంట్రోలు ధర కంటె హెచ్చుధర కు బియ్యాన్ని విక్రయించినందుకుగాను సి. ఐ. డి. పోలీసులు ట్రిప్లికేన్, సైక్రాస్ట్ రోడ్‌లోని ఒక కిరాణా దుకాణానికి చెందిన ఎలుబాలై, అర్కుగంటెట్టియార్ను, మీరాసాహెబ్ పేటలో ఉమర్‌మల్లాన్ అనే వానిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ కృష్ణా టాకీస్, మింట్—మద్రాసు-21.
రోజూ 3 ఆటలు మా॥ 2-30, సా॥ 6-15, రాత్రి 9-45 గంటలకు
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి
* కులగోత్రాలు *
నటీనటులు: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం

తేనిక వొయిదాలు
అదనపు ధర లేకుండా..
● ఈ అవకాశము కొద్ది కాలమే మరలా.
● అన్ని ఉషా సీలింగ్ ఫ్యాన్లకు బంట బాల్ బేరింగులుండి దీర్ఘ తరతరమును నిశ్చిత పరచు మని జ్ఞాపకముంచుకోండి.
● వరతులకు సమీపములోనున్న ఉషా డీలరును కలవండి.
ఉషా
ఇప్పుడే కొనండి
నేడమ్మలకు అత్యధిక జనాదరణీయమైన పంఖా
కే ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, కలకత్తా
ఏజెంట్లు: మెసర్స్ ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం తీర్మానాలు

విజయవాడ, ఆగస్టు 23: ఆహారసమస్యపై చర్చకు శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపక్షాల న్యాయమైన కోర్కెపట్ల ముఖ్యమంత్రి తమ వైఖరిని పునఃపరిశీలించుకోవాలనీ, ఏలాటి ఆలస్యం లేకుండా శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశము తీర్మానించింది.

ఇక్కడ రెండు రోజులుగా జరిగిన ఈ సమావేశము నేటి రాత్రి ముగిసినది.

ప్రతిపక్షాల కోర్కెను నిరాకరిస్తూ ముఖ్యమంత్రి ఉదాసీన వైఖరిని ప్రదర్శించడం శోచనీయమని తీర్మానంలో పేర్కొనబడినది.

ఋణాల వసూలు స్వచ్ఛందంగానే ఉంటుందని శాసనసభలో ప్రభుత్వము హామీ యిచ్చి ఉన్నప్పటికీ, ప్రభుత్వ ఋణాలపై కమీషన్‌ను బలవంతంగా వసూలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ మరొక తీర్మానము చేయబడినది. ఇలాటి అవైతిక, అవినీతి పద్ధతులకు తలొగ్గ వద్దని ప్రజలకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

రాజకీయ పార్టీల సమలకుగాను ప్రభుత్వ నిధులను వినియోగించడానికి అక్షేపణను తెలుపుతూ మరొక తీర్మానం చేయబడినది. గుంటూరులో జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకై ప్రభుత్వ యంత్రాంగమును వినియోగించడము, గుంటూరు పురపాలక సంఘానికి ప్రత్యేక గ్రాంటుగా రు. 30 లక్షలు మంజూరు విషయాలను ఈ సందర్భంగా తీర్మానంలో పేర్కొనడమైనది. పార్టీ సమలకోసం నన్ను చెల్లింపు దారులు చెల్లించిన మొత్తమును వినియోగించడాన్ని వెంటనే అపుదల చేయించవలసిందిగా గవర్నరుకు రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గమువారు విజ్ఞప్తి చేశారు.

ఉభయ గోదావరి జిల్లాల రైతుమహాసభ

వచ్చే నెల 7 న రాజమండ్రిలో ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24: తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల రైతు మహాసభ సెప్టెంబరు 7 తేదీన రాజమండ్రిలోని విక్రమ హాలులో జరుగుతుందని తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. అర్. వి. వి. కృష్ణంరాజు బహదూర్ ఇక్కడ ప్రకటించారు.

5 వేల మందికిపైగా రైతులు, శాసనసభ్యులు, ప్రముఖులు హాజరుకానున్న ఈ మహాసభ, రు 20 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడిన గోదావరి బరాజ్ నిర్మాణానికి వెంటనే పూనుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ మహాసభకు హాజరై గోదావరి బరాజ్ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటన చేయగలరని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో కెల్లా వరిపండించే మిక్కిలి సారవంతమైన భూములు ఉభయగోదావరి జిల్లాలలో ఉన్నాయి. దవలేశ్వరం వద్ద సర్ఆర్థర్ కాటన్ కట్టించిన ఆనకట్ట 100 సంవత్సరాలు నిలుస్తుందని అంచనా. కొంతకాలం గడిచినమీదట ఈ ఆనకట్టలో సగుళ్ళు వచ్చాయి. నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ మల్లారెడ్డి ఇటీవల ప్రత్యేక శ్రద్ధతీసుకుని సగుళ్ళను మరమ్మతు చేయించారు.

అయితే బరాజ్ నిర్మించకపోతే నివారితమైన నష్టం సంభవించవచ్చునని ఇక్కడ అంటున్నారు.

కాగితపు ప్రాముఖ్యత.....!

అమూల్యమైన కాగితపు ముక్కలు

మానవజాతి భాగ్యాన్ని నేడు అంకెలు తీర్చి దిద్దుతున్నాయి. నమ్మదానికి వీలుకాని ప్రత్యయాతీతమైన గణిత సిద్ధాంతాల సహాయంతో ప్రజ్ఞావంతులు వస్తు తత్త్వాలను సరికొత్త విప్లవాత్మకమైన నిరూపణలచే విశదీకరించారు. అనేక నూతన అద్భుత విషయాలను సంరక్షించి భావి ప్రజానీకానికి అందజేయడంలో కాగితపు ప్రాముఖ్యత చెప్పనలవికాదు—ఔను అది ఎంత పేలవంగా కన్పించినా ఎంత గుప్తమో అంత చరిత్రార్హమైనది.

10,000 దాకా ప్రతి ఒక్క అంకెతో సన్నిహిత బాంధవ్య మేర్పరచుకొన్న మేటి గణిత శాస్త్రజ్ఞుడు రామానుజం తన గణిత సిద్ధాంతాలను కాగితాలమీద చేసి నిరూపించాడు. ఈ చిన్న కాగితాలు అమూల్యమైన విలువతో రామానుజానికి అంతర్జాతీయ కీర్తి గౌరవాలను కలిగిస్తాయని ఎవ్వరూ ఏనాడూ అనుకోలేదు.

నేడు అన్ని రంగాలలో ఉత్తరప్రత్యుత్తరాల వ్యాపారానికి కాగితం నిస్సంశయంగా ముఖ్యపాత్రను వహిస్తుంది. నేడు దేశంలో నానాటికి పెరుగుతున్న అవసరాలకు అనుగుణ్యంగా శేషశాయివారి—ఒకే విశిష్టతగల—అచ్చు, వ్రాత కాగితాలు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

SPB
నిశితత్వ చిహ్నము

శేషశాయి పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్
పల్లిపాలెం, సేలం జిల్లా, దక్షిణ ఇండియా
మేనేజింగ్ ఏజెంట్స్:
శేషశాయి, పార్సన్స్ & ఫ్లిట్‌మోర్ (ప్రయివేట్) లిమిటెడ్

FOS/SPB/304 TEL.T